ప్రజాశక్తి
సోమవారం 9 జనవరి 2023
8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా

మామూళ్ల మత్తులో...

కొరవడిన అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

మా నెలవారీ మామూలు మాకు ఇచ్చేయండి..? మీ ఇష్టమొచ్చినట్లు మీకు ఇష్టమైన చోట కేంద్రాలు నిర్వహించుకొండి ..! ఇదీ జిల్లా కేంద్రంలోని స్త్రీ,శిశు సంక్షేమ అభివృద్ధి అధికారుల పనితీరు. అంగన్ వాడీ కేంద్రాల నిర్వహణ తీరు సక్రమంగా ఉందా? లేదా? ప్రభుత్వాల మార్గ దార్శకాలకు అనుగుణంగా పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు పౌష్టిక ఆహారం అందిస్తున్నారా లేదా క్రమం తప్పకుండా కేంద్రాలు ఆకస్మికంగా తనిఖీ చేసి అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాల్సిన సంబంధిత అధికారులు అందుకు విరుద్ధంగా నడుచుకుంటూ మామూళ్ల మత్తులో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వినబడుతున్నాయి. జిల్లా కేంద్రమైన మచిలీపట్నం నగరంలో అంగన్వాడీ కేంద్రంలో నిర్వహణ పనితీరుపై పలు ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేంద్రాల నిర్వహణ పరిశీలించాల్సిన సంబంధిత అధికారులు మామూళ్లకు అలవాటు పడి నిర్వహణ తీరును గాలి వదిలేసినట్లు పిల్లల తల్లిదండ్రుల వాపోతున్నారు. కొన్ని కేంద్రాలు ప్రభుత్వ మార్గదర్శకాలకు విరుద్ధంగా ఇళ్లల్లోనూ, చిన్న గదుల్లో నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. మచిలీపట్నం అర్బన్ లో 79,పెడన లో 31 కేంద్రాలు ఉన్నాయి. మేము కేంద్రానికి పరిశీలనకు వచ్చినప్పుడు మా మామూలు మాకు ఇచ్చేయండి మీ ఇష్టం వచ్చినట్లు కేంద్రాన్ని నిర్వహించకోండి అన్న చందాన అధికారులు వ్యవహరిస్తున్నారు. నిర్వహణ సక్రమంగా లేని కేంద్రాల నిర్వాహకులు నుండి ప్రతి నెలా రూ.500 నుంచి రూ.1000 మామూళ్ల రూపంలో అందుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. జిల్లా కేంద్రంలో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ తీరును సక్రమంగా నడపాల్సిన సంబంధిత అధికారులే వారికి వంతపడుతూ నెలవారీ మామూళ్లకు అలవాటు పడి వచ్చిన కాడికి అందిపిచ్చుకుంటూ సెంటర్లపై సరైన పర్యవేక్షణ లేకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినపడుతున్నాయి. జిల్లా కేంద్రం లో కేంద్రాల నిర్వహణ తీరు సక్రమంగా జరగటం లేదు. ప్రతి నెలా ఆ పరిధి లోని సంబంధిత అధికారి ఒకసారి,క్రింద స్థాయి అధికారి ఒకసారి సెంటర్లు తనిఖీ చేస్తుంటారు. అయితే కేంద్రాల్లోని లోటుపాట్లను గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నెలవారీ మామూళ్ల తీసుకుంటూ ఉధాసీనంగా వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వినబడుతున్నాయి. చాలా కేంద్రాలు ప్రభుత్వాల మార్గదర్శకాలకు అనుగుణంగా కాకుండా కార్యకర్తల ఇళ్లలో, చిన్న గదుల్లో నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గతంలో 650 చదరపు అడుగుల భవనంలో కేంద్రాన్ని నిర్వహించాలని ఉంది,ఇందుకు ప్రతినెలా కేంద్రానికి రూ,4,వేలు అద్దె నిర్ణయించారు.ఆ విధంగా చెల్లించేవారు. అయితే ప్రస్తుతం గతేడాది అక్టోబర్ నుండి ఈ అద్దె ను రూ.6 వేలకు పెంచింది ప్రభుత్వం,అలాగే కేంద్రం కూడా వెయ్యి చదరపు అడుగులలో ఉండేలా చూడాలని ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది.అయితే ప్రభుత్వం విడుదల చేసిన మార్గ దర్శకాలకు తిలోదకాలు ఇచ్చి కొంతమంది వారి ఇళ్లలో కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. కొంతమంది కార్యకర్తలు సమయ పాలన పాటించకుండా ఇష్టాను సారం విధులకు హాజరు అవుతున్నట్లు ఆయ ప్రాంత ప్రజలు తెలుపుతున్నారు.అలాగే వారి ఇష్టం వచ్చినట్లు సెలవులు పెడుతున్నట్లు పేర్కొంటున్నారు.వీటన్నింటికీ కారణం అధికారులు వారు వసూలు చేసే మామూళ్ల అని తెలుస్తోంది. జిల్లా ఉన్నతధికారులు అంగన్ వాడీ కేంద్రాల నిర్వహణ తీరు, కార్యకర్తలు, సహాయకులు పనితీరుపై నిఘా పెట్టాలని పలువురు పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

జగనన్న కాలనీని పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడుతున్న సిపిఎం బృందం

ఒక్కో ఇంటికి రూ.6 లక్షలు కేటాయించాలి

కొండపల్లిలో జగనన్న కాలనీలను సందర్శించిన సిపిఎం బృందం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: జగనన్న ఇళ్ల లబ్దిదారులకు ఒక్కో ఇంటికి పెరిగిన భవన నిర్మాణ ధరల రీత్యా రూ.6 లక్షలు కేటాయించాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో జగనన్న కాలనీ గృహ నిర్మాణాలను సిపిఎం బృందం ఆదివారం పరిశీలించింది. ఈ సందర్భంగా డివి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందించిన జగనన్న ఇళ్ల నిర్మాణం లబ్దిదారుల పాలిట గుదిబండలాగా తయారైంద న్నారు. ఇంటి నిర్మాణానికి పది ట్రక్కుల ఇసుక అవసరం ఉండగా ప్రభుత్వం కేవలం నాలుగు ట్రక్కులు మాత్రమే ఇవ్వడంతో లబ్దిదారునికి అదనపు భారం పడుతుందన్నారు. ఇచ్చే నాఉలుగు కూపన్ల ఇసుక కూడా నాణ్యమైనది ఇవ్వడంలేదన్నారు. భవన నిర్మాణ సామాగ్రిని ఇబ్రహీంపట్నం ట్రక్ టెర్మినల్ నుండి జగనన్న కాలనీకి తీసుకురావడానికి అయ్యే అదనపు రవాణా ఖర్చు లబ్దిదారులు చెల్లించాల్సి వస్తోందన్నారు. ఒక్కో ఇంటికి ప్రభుత్వం ఇచ్చే రూ.1.80 లక్షలు ఏ మాత్రం సరిపోవడంలేదని తెలిపారు. ఇల్లు నిర్మాణ కూలీలకు, తాపీ మేస్త్రీలకు రూ.2 లక్షలకు పైగా ఇవ్వాల్సి వస్తుందని, స్థలం బాగా పల్లంలో ఉండటం వల్ల మట్టి మెరక పోయాల్సి వస్తుందని చెప్పారు. అందువల్ల ఒక్కో ఇంటికి ప్రభుత్వం రూ.6 లక్షలు కేటాయించాలని డిమాండ్ (మిగతా 6లో)

విజయవాడలో పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్ డిల్లీరావు

గ్రూప్-1 పరీక్ష ప్రశాంతం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్, కలెక్టరేట్ (కృష్ణా)

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్-1 పరీక్షకు ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా 6,432 మంది అభ్యర్థులకు ఉదయం పరీక్షకు 4,490 మంది, మధ్యాహ్నం 4,480 మంది అభ్యర్థులు హాజరయ్యారని కలెక్టర్ ఎస్ డిల్లీరావు తెలిపారు. విజయవాడలోని పరీక్ష కేంద్రాలను ఆదివారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలోని 13 కేంద్రాలలో పరీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. అఫ్‌లైన్, ఆబ్జెక్టివ్ విధానంలో పరీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి పరీక్ష కేంద్రానికి ఒక జిల్లా స్థాయి అధికారిని నియమించి పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నామన్నారు. బెంజ్‌సర్కిల్ సమీపంలోని కేశినేని ప్లాజాలోని నారాయణ జూనియర్ కళాశాల కేంద్రంలో కొల్లూరు వెంకటేష్ సెల్‌ఫోన్ తీసుకువచ్చిన్నట్లు గుర్తించిన చీఫ్ సూపరింటెండెంట్ వెంటనే సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని అతనిపై సమీప పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. పరీక్షల అనంతరం జవాబుపత్రాలను పోలీస్ బందోబస్తు నడుమ ఏపిపిఎస్‌సి అధికారులకు అందజేసినట్లు తెలిపారు.

కృష్ణాజిల్లాలో ఏపీపీఎస్సీ గ్రూప్-1 స్క్రీనింగ్ టెస్ట్ ప్రశాంతంగా జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాధిత సింగ్ తెలిపారు. ఆదివారం స్థానిక స్టార్ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాలలను జాయింట్ కలెక్టర్ సందర్శించి ఏపీపీఎస్సీ (మిగతా 6లో)

లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ

- రూ.1.24 లక్షల మెట్రిల్ టన్నుల సేకరణ లక్ష్యం
- ఇప్పటివరకు 58 వేల మెట్రిల్ టన్నుల సేకరణ
- ఎన్‌టిఆర్ జిల్లా సివిల్ సప్లై మేనేజర్ శివరామమూర్తి

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్‌టిఆర్ జిల్లాలోని రైతుల వద్ద నుంచి ఖరీఫ్ సీజన్‌లో నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరుగుతున్నట్లు సివిల్ సప్లై జిల్లా మేనేజర్ సి.శివరామమూర్తి తెలిపారు. ఈసారి ఖరీఫ్ సాగు చాలా బాగుందని, దిగుబడి కూడా ఆశించిన మేరకు వస్తుందని వివరించారు. ఎప్పటికప్పుడు కొనుగోలు చేసిన ధాన్యానికి బిల్లుల చెల్లింపులు జరుగుతున్నాయన్నారు. జిల్లాలో ధాన్యం సేకరణ, బిల్లుల చెల్లింపులు, దిగుబడి తదితర అంశాలపై ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడారు.

ప్రశ్న: జిల్లాలో ఇప్పటి వరకు ఎంత ధాన్యం కొనుగోలు జరిగింది?

జ: ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 58 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగింది.

ప్రశ్న: ఎంత మంది రైతుల వద్ద నుంచి సేకరణ జరిగింది?

జ: ఎనిమిది వేల రైతుల వద్ద (మిగతా 6లో)

ఆర్చరీ జాతీయ పోటీలు ప్రారంభం

వివిధ రాష్ట్రాల నుండి తరలివచ్చిన క్రీడాకారులు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: కానూరులోని వెలగపూడి రామకృష్ణ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో చెరుకూరి ఓల్గా మెమోరియల్ 13వ మినీ, 5వ కిడ్స్ ఓపెన్ నేషనల్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్ ఆదివారం ప్రారంభమైంది. ఈ పోటీలకు దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి ఆర్చరీ క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీలను సిద్ధార్థ అకాడమి కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ నగరంలో విలువిద్య పోటీలకు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. విద్యార్థులు ప్రతిఒక్కరూ ఏదో ఒక క్రీడలో ప్రావీణ్యత పెంచుకుని మంచి క్రీడాకారుడిగా ఎదగాలన్నారు. సిద్ధార్థ అకాడమిలోని విద్యా సంస్థలన్నీ చదువుతో పాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలిపారు. ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షులు చెరుకూరి సత్యనారాయణ ప్రతి ఏటా విజయవాడలో జాతీయ, రాష్ట్రస్థాయిలో ఆర్చరీ పోటీలను నిర్వహించి నగరానికి మంచి గుర్తింపు తీసుకువస్తున్నారని అభినందించారు. టోర్నమెంట్ (మిగతా 6లో)

ముమ్మరంగా దాళ్వా సాగు

ప్రజాశక్తి - విజయవాడ రూరల్

విజయవాడ రూరల్ మండల వ్యాప్తంగా రెండో పైరు పంటలు సాగు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. అధిక శాతం రైతులు దళ్వా వరి సాగు చేస్తుండగా, కొందరు రైతులు జొన్న, మొక్కజొన్న సాగు పై దష్టి పెట్టారు. దళ్వా సాగు దాదాపు నాలుగు వేల ఎకరాల లో సాగు కు సన్నద్ధం అవుతున్నారు. నున్న, పాతపాడు, తాడేపల్లి, రామవరప్పాడు, తదితర గ్రామాల్లో నీరు అందుబాటు లో ఉండడం తో వరి నాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. బెంగాల్ కూలీలు తో వరి నాట్లు వేయిస్తున్నారు. కాగా,మండలంలో రెండో పంట సాగు చేస్తున్న రైతులు ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయా ధికారి బి. రంగనాథ్ బాబు తెలిపారు. పలు గ్రామాల్లో ఇప్పటికే పంట నూర్పుడులు పూర్తి చేశారని, వారు రెం డో పంటగా పలు రకాలైన వ్యవసాయ ఉత్ప త్తులు సాగు చేస్తున్నారన్నారు. సాగు చేసే పంట ఏదైనా దానిని ఈ క్రాప్ చేయించుకోవాల న్నారు. దీంతో వారికి ప్రభుత్వం అందించే ఇన్సూరెన్స్ పథకం వర్తిస్తుందని చెప్పారు. వివ రాల కోసం గ్రామాల్లో ఉన్న ఆర్బీకేలో వ్యవ సాయ సహాయకులను సంప్రదించాలని ఆయన సూచించారు.

కొనసాగుతున్న క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గ్రామస్థాయి ఆటలు పోటీల్లో భాగంగా ఈనెల 5వ తేదీ నుండి ప్రారంభమైన క్రికెట్ పోటీలు ఉత్సాహపరితంగా కొనసాగుతున్నాయి. మొత్తం పది చెట్లు ఈ క్రికెట్ పోటీల్లో పాల్గొనగా ఆదివారం క్వేటర్ ఫైనల్ మ్యాచ్ నిర్వహించారు. సోమ, మంగళ వారాల్లో సైతం సెమీ ఫైనల్, ఫైనల్ మ్యాచ్ లు నిర్వహించి అనంతరం ఈనెల 11 నుంచి 15 వరకు చెస్, క్యారమ్స్, షటిల్, మోకులాగుట, వ్యాసరచన, ముగ్గులు పోటీలు. తదితర పోటీలు నిర్వహించి అనంతరం ఈ ఆటలు పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఈ నెల 15వ తేదీ బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని ప్రజాసంఘాల నాయకులు షేక్ గౌస్ మియా, ఎస్ నాగమణి, ఎస్ రామనాథం, కె శ్రీనివాసరావు తెలిపారు.

అథ్లెటిక్స్ పోటీలకు చెన్నయ్ వెళ్లిన కృష్ణా జట్లు

ప్రజాశక్తి - విజయవాడరూరల్ : ఈ నెల 9 నుంచి 12వ తేదీ వరకు తమిళనాడు స్పోర్ట్స్ యూనివర్సీటీ చెన్నైలో జరగనున్న అఖిల భారతదేశ అంతర విశ్వ విద్యాలయాల పురుషుల, మహిళల అథ్లెటిక్స్ పోటీలకు

కృష్ణా విశ్వవిద్యాలయ పురుషుల, మహిళల జట్లు నున్న వికాస్ కాలేజి నుంచి బయలుదేరి వెళ్లాయి. ఈ మేరకు వికాస్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజు వివరాలు తెలిపారు. పురుషుల జట్టులో జి.పవన్ కుమా ర్(కేవీఎన్ కళాశాల, విజయవాడ), డి.గోపిచంద్, బి.శివగంగ (డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాల, ఇబ్రహీంపట్నం), వికె విషల్ (నలంద డిగ్రీ కళాశాల విజయవాడ), టి.బ్రహ్మారెడ్డి, ఎం.శ్రీకాంత్, ఎస్, సాయికుమార్, ఎన్ అవినాష్ (వికాస్ వ్యాయామ కళాశాల నున్న), వి.ప్రదీప్(పిబి సిద్ధార్థ కళాశాల విజయవాడ) ఉన్నారు. అలాగే మహిళల జట్లులో కరీష్మ, బి.సుప్రియ. (వికాస్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, నున్న) ఎం. అనూష, (ఎస్ ఎంఎస్ కళాశాల, విజయవాడ) బిందులత(ఏజీఎస్ సీ కళాశాల, ఉయ్యూరు)లు ఉన్నారు. ఈ పోటీలకు మేనేజర్ డి.రత్నబాబు, కోచ్గా పి.బాలాజీ వ్యవహారిస్తారు. ఈ పోటీల్లో పాల్గొనే జట్లను కష్ణా యూనివర్సీటీ స్పోర్ట్స్ సెక్రటరీ కిరణ్ కుమార్, వికాస్ విద్యాసం స్థల చైర్మన్ ఎన్.నర్సిరెడ్డి, సెక్రటరీ- కరస్పాండెంట్ ఎన్.సత్య నారాయణరెడ్డి లు అభినందనలు తెలియజేశారు.

ముగిసిన కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి -తిరువూరు : స్థానిక శ్రీవాహినీ ఇంజినీరింగ్ కళాశా లలో మూడ్రోజుల పాటు నిర్వహించిన ఉమ్మడి కృష్ణాజిల్లా కబడ్డీ పోటీలు ఆదివారం ముగిశాయి. చివరి రోజున ఫైనల్ మ్యాచ్ లో నూజివీడు ధర్మ అప్పా రావు, మైలవరం లకిరెడ్డి హనిమిరెడ్డి డిగ్రీ

కళాశాలల విద్యార్థులు తలపడగా ధర్మ అప్పారావు కళాశాల విద్యార్థులు ఛాంపియన్షిప్ కైవసం చేసుకుంది. కంచికచర్ల మిక్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు మూడో స్థానం, వాహినీ ఇంజనీరింగ్ కళాశాల నాలుగో స్థానం లో నిలిచాయి. మ్యాచ్ అనంతరం బహుమతులు ప్రధానోత్సవం జరిగిం ది. మొదటి స్థానంలో నిలిచిన జట్టుకు కళాశాల చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వర రావు షీల్డ్, సర్టిఫికెట్లు, ఐదువేల నగ దు బహుమతిని అందజేశారు

కూడలి విస్తరణకు చర్యలు : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

రోజురోజుకీ పెరిగిపోతున్న వాహనాల రద్దీ, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు జగ్గయ్యపేట పట్టణంలోని పద్మావతి నగర్‌లో జంక్షన్ గా జయంతిపురం, ముక్త్యాల, జగ్గయ్యపేట మధ్యలో ఉన్న కూడలి విస్తీర్ణకు ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను కృషితో 75 లక్షల రూపాయలతో జంక్షన్ సర్కులేషన్ ఏర్పాటు చేస్తున్నారు. దానిలో భాగంగా ఆదివారం ఆర్ అండ్ బి అధికారులతో కలిసి ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను జంక్షన్ విస్తీర్ణ ఏర్పాటును పరిశీలించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ నియోజక వర్గ అభివద్ధిలో భాగంగా ఇప్పటికే పలుచోట్ల రోడ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని, దానిలో భాగంగా పద్మావతి నగర్ నందు ఉన్న జంక్షన్ సర్కులేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ మూడు రోడ్ల కూడలిని విస్తీర్ణం చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చునని, ట్రాఫిక్ ను కూడా కంట్రోల్ చేయవచ్చునని తెలిపారు. గతంలో ఇదే కూడలి వద్ద ప్రమాదాలు జరిగేవని, ఈ ప్రమాదాలను నివారిం చేందుకు ఈ సర్కులేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. త్వరలో ఈ పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.

అధికారులకు సూచనలిస్తున్న ఎమ్మెల్యే ఉదయభాను

మాదకద్రవ్యాలతో జీవితం నాశనం

ప్రజాశక్తి-నందిగామ

స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంటు బ్యూరో పోలీసుల ఆధ్వర్యంలో నందిగామ యం.ఆర్ఆర్. కాలేజీ లో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన సదస్సు నిర్వహించారు. మారుతున్న కాలంతో యువత పెడదారిన పట్టకుండా సన్మార్గంలో ఉంటూ మంచి భవిష్యత్తు కు పునాది నిర్మించుకోవాలని ఎస్ఇబి నందిగామ సిఐ ఇంద్రజిత్ అన్నారు. నందిగామ మధిర రోడ్డులో గల యం. ఆర్ ఆర్. కాలేజీలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడుతూ యవ్వన వయసులో మత్తు పదార్థాల బారిన పడి బంగారు భవిష్యత్‌ని పాడుచేసుకోవద్దని తెలిపారు. వచ్చే 3 నెలలో ఆంధ్రరాష్ట్రాన్ని మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా చూడాలని దానికోసం అందరం కషి చేయాలని విద్యార్థులకు దిశనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాధవి లత ,హెడ్ కానిస్టేబుల్ రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.చివరిగా మాదకద్రవ్యాల రహిత ప్రతిజ్ఞ చేశారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ప్రజాశక్తి - విజయవాడరూరల్ : నున్నకు చెందిన రంగు రేణుక కు గన్నవరం శాసనసభ్యులు డాక్టర్. వల్లభనేని వంశీ ద్వారా సిఎం. రిలీఫ్ ఫండు రూ.1.70 మంజురైంది. చెక్కు ను శనివారం మాజీ ఎం పి పి. వై.నాగిరెడ్డి రేణుక కు అందజేశారు. కార్యక్రమం లో సర్పంచ్ సరళ, పొలారెడ్డి చంద్రారెడ్డి, బొమ్మిన శ్రీను, కలకోటి బ్రహ్మ నందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-వీరులపాడు

మండలంలో జగన్నాధపురం గ్రామంలో నిత్య సహాయ మాత మహోత్సవాలు ఆరవ తేదీ నుంచి 17 వరకు ఘనంగా నిర్వహిస్తున్నామనిరె.ఫా “ జోసఫ్ సుగుణరావు తెలిపారు. నిత్య సహాయ మాతా మహోత్సవాలకు సంబంధించి గోడపత్రికను ఫాదర్ సుగుణరావు విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15, 16,17 వ తేదీలలో దివ్య బలి పూజా కార్యక్రమాలు జరుగుతాయని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిషప్ తెలగతోటి జోసెఫ్ రాజారావు పాల్గొని పరిశుద్ధమైన దివ్య బలిపూజ నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి రోజుకి 2,000 పైగా మంది భక్తులు పాల్గొంటారని, వారికి భోజన వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు.

వైసిపి నుండి టిడిపిలోకి చేరిక

ప్రజాశక్తి-కంచికచర్ల

కంచికచర్ల మండలం కీసర గ్రామ మాజీ సర్పంచ్‌తో పాటు పలు కుటుంబాలు వైసిపి నుంచి టిడిపి లోకి చేరారు. గ్రామ మాజీ సర్పంచ్ మీసాల కాంతారావు, ప్రస్తుతం వైసిపి వార్డు సభ్యురాలు మీసాల లత, వైసిపి కి చెందిన వేల్పల భూపతిరాజు, మీసాల బాలు, చిన్న ఏసోబు, ఏసు రత్నం, మోషే, జాన్ కెనడి కొంగల శ్యాం, ఇనపనూరి పాపయ్య, మాడుగుల నాగేశ్వరరావు, జి బాబు, పరిమి రాజేష్ తదితరులు కుటుంబ సభ్యులతో సహా వైసిపి ని వీడి టిడిపి లోకి చేరారు. ఆదివారం మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు ఆధ్వర్యంలో నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సమక్షంలో టిడిపి లోకి చేరారు. వైసిపి ని వీడి టిడిపి లోకి చేరిన వారి మెడలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు కలతోటి అజయ్, కుక్కల శ్రీనివాసరావు, రెడ్డి, రోశయ్య తదితరులు పాల్గొన్నారు

టీడీపీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

జనాభా ప్రాతిపదికన రాజ్యాధికార వాటా కల్పించాలి

- రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండలోని ఆర్‌కె ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ శాఖ రాష్ట్ర స్థాయి ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ తరగతులకు ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం 75 ఏళ్ళ తరువాత కూడా బిసిలకు రాజ్యాంగ బద్ధమైన హక్కులను కల్పించడం లేదన్నారు. బిసిలక రాజ్యాంగబద్ధ హక్కులను కల్పించడమే ప్రధాన ఏజెండాగా పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టి చట్టసభలలో బిసిలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించేంత వరకు దేశంలోని బిసిలంతా ఏకత్రాటి పై నడవాలని పిలుపునిచ్చారు. బిసి ఈ దేశంలో బిక్షగాళ్ళు కాదని వాటాదారులని నేటికి బిసిలకు వారి వాటాలు వారికి అందడంలేదన్నారు. బిసిలకు రాజకీయ రంగంలో కేవలం 14శాతం ఉద్యోగ రంగంలో 16 శాతం న్యాయ వ్యవస్థలో 1శాతం ప్రవేటు ఉద్యోగాలలో 2 శాతం పారిశ్రామిక రంగంలో 1 శాతం కూడా లేరని జనాభా ప్రకారం బిసిలలో అన్నిరంగాలలో వాటా కల్పించాలని సర్వే చేపించగా వారిచ్చిన ప్రాతినిధ్యం పరిశీలించగా ఇంకా తక్కువగా ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి సామాజిక వర్గానికి ప్రత్యేకంగా ఎస్‌సి ఎస్‌టి బిసిలకు వారి వారి జనాభా ప్రకారం విద్య ఉద్యోగ ఆర్థిక రాజకీయ సామాజిక న్యాయ బడ్జెట్‌లలో అన్ని రంగాలలోవారి వాటా వారికివ్వాలన్నారు. కానీ ఆ వాటాలను నేటికి అమలు చేయకపోవడం దారుణమన్నారు. ఈ శిక్షణా తరగతులలో జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావు యాదవ్ జాతీయ కన్వీనర్ వై నాగేశ్వరరావు రాష్ట్ర కన్వీనర్ వై నూకలమ్మ చెల్లంకి వేణు 26 జిల్లాల అధ్యక్షులు రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కార్యదర్శులు జిల్లా ప్రధాన కార్యదర్శు లు మహిళా యువజన విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

ఏపీపీఎస్సీ పరీక్షలు ప్రశాంతం

ప్రజాశక్తి-గుడివాడ : ఏపీపీఎస్ గ్రూప్-1 పరీక్షకు కేటీఆర్ ఉమెన్స్ కాలేజీ వద్దకు పరీక్షలు రాసేందుకు విద్యార్థులు భారీ ఎత్తున తరలివచ్చారు. గుడివాడ డిఎస్పి సత్యానందం నేతృత్వంలో పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామన్నారు. నిర్ణీత సమయంలోపే విద్యార్థులు అందరూ పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకోవడంతో విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి అనంతరం పరీక్షాహాలుకు సిబ్బందిని పంపించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ నిర్ణీత సమయం దాటిన తర్వాత పరీక్షా కేంద్రాల వద్ద నుండి విద్యార్థుల తల్లిదండ్రులతో సహా అందరినీ పంపించారు. గుడివాడ డివిజన్ వ్యాప్తంగా సుమారు 7 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా, సుమారు 3536 మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. నిర్ణీత సమయంలోపు విద్యార్థులంతా పరీక్షా కేంద్రాలకు హాజరు కావడంతో ప్రశాంతత వాతావరణంలో గ్రూప్ వన్ పరీక్షలు నిర్వహించారు.

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరులో ఆదివారం ఏపీపీఎస్సీ గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఏజీఆంర్ఎస్ఎస్ కళాశాల, శ్రీవిశ్వశాంతి స్కూల్ లో రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పా టుచేశారు. నిర్దేశించిన సమయానికి అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి చేరుకోగా సమయం మించి పోతున్న తరుణంలో వచ్చిన మహిళా అభ్యర్థులను కంకిపాడు సీఐ పరమేశ్వర్ సూచనమేర మహిళాపోలీసులు ద్విచక్రవాహనంపై కేంద్రం వద్దకు తీసుకు వెళ్లారు. ఏజీఅండ్ఆ కేంద్రంలో 480 మందికి 240 మంది, శ్రీ విశ్వశాంతి స్కూల్లో 240 మందికి 137 మంది పరీక్ష రాసేందుకు హాజరయ్యారు. ఉయ్యూరు ఆర్డీవో ఎన్ విజయ్కు మార్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.

గుడివాడలో...

ఉయ్యూరులో..

జిల్లా హాకీ జట్ల ఎంపిక

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

కృష్ణాజిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పాండురంగా మునిసిపల్ హైస్కూలులో సీనియర్ మహిళ, జూనియర్ బాలుర సెలక్షన్స్ ట్రైల్స్ నిర్వహించారు. హాకీ జట్లలోని క్రీడాకారులను ఎంపిక చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పేర్ని కిట్టు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఆటలలో కూడా పాల్గొనాలన్నారు. దాంతో శారీరక దారుఢ్యాన్ని పెంపొందించు కోవచ్చన్నారు. మన జాతీయ క్రీడ హాకీలో అందరూ పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. హాకీ ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ జాయింటు సెక్రటరీ శ్రవణం రామకష్ణ మాట్లాడుతూ హాకీ క్రీడను బతికించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. జిల్లా ఏర్పాటుతో కష్ణాజిల్లా హాకీ సంఘం నుండి ఎన్టీఆర్ జిల్లా హాకీ సంఘం విడిపోయిందని తెలిపారు. సీనియర్ మహిళా హాకీ టీముకు 35 మంది, జూనియర్ బాలురు టీముకు 47 మంది పాల్గొన్నారని తెలిపారు. జిల్లా టీముకు ఎంపికైన 18 మందితో కూడిన సీనియర్ మహిళా జట్టు జనవరి 11, 12, 13వ తేదీలలో ఏలూరులో జరిగే ఇంటర్ డిస్ట్రిక్ట్ హాకీ ఛాంపియన్ షిప్ లో పాల్గొంటారని చెప్పారు. ఎంపికైన జూనియర్ బాలురు జిల్లా జట్టు జనవరి 13, 14, 15 వ తేదీలలో నంద్యాలలో జరిగే ఏపి స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ హాకీ టోర్నమెంట్లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు కార్పొరేటర్ ఆర్ వాణిశ్రీ, 10వ వార్డు కార్పొరేటర్ పర్ణం సతీష్, 7వ వార్డు ఇన్చార్జి పి. రమేష్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ తోట సత్యనారాయణ, హాకీ కష్ణా డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ శ్రవణం హరికష్ణ, ట్రెజరర్ టి. యోగానంద్, పాండురంగా హైస్కూల్ పిఇటి బి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం యుటిఎఫ్ కార్యాలయం నందు ఆదివారం మచిలీపట్నం రూరల్ మండల నూతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా అధ్యక్షుడు బి కనకారావు,జిల్లా ప్రధాన కార్యదర్శి జే లెనిన్ బాబు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు కె ఏ ఉమామహేశ్వరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు జే ఝాన్సీ, జిల్లా కార్యదర్శులు జే ప్రసాదరావు,టి గంగరాజు హాజరయ్యారు. ఎన్నికల అధికారిగా ఏమ్ డి షౌకత్ హుస్సేన్ ఎన్నికను జరిపారు. ఈ ఎన్నికలో మచిలీపట్నం రూరల్ ఆఫీస్ బేరర్స్ గౌరవ అధ్యక్షులుగా ఎం బాలస్వామి, అద్యక్షులుగా ఎన్ శ్రీరాములు,సహాయ అద్యక్షులుగా వై శివరామకష్ణ , సహాయ అధ్యక్షురాలుగా ఎన్ జ్యోతి, ప్రధాన కార్యదర్శిగా ఆర్ వెంకటేశ్వరరావు,మండల ఆడిట్ కమిటి సభ్యులుగా ఏ శ్రీనివాసరావు లను కమిటి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-ఘంటసాల : మండల పరిధిలోని దేవరకోట గ్రామంలోని ఎస్.ఆర్.ఆర్.కె హాస్పటల్ నందు ఆదివారం నిర్వహించిన వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. విశాఖపట్నంకు చెందిన డాక్టర్ వేమూరి కష్ణమూర్తి సాధారణ వ్యాధులకు, డాక్టర్ వేమూరి శోభారాణి గైనిక్ సమస్యలకు, విజయవాడ రమేష్ హాస్పటల్ కు చెందిన డాక్టర్ అజిత గుండె సంబంధిత వ్యాధులకు, డాక్టర్ మల్లిఖార్జున శర్మ షుగర్ వ్యాధిగ్రస్థులకు పరీక్షలు నిర్వహించి పలు సూచనలు చేశారు. మొత్తం 74 మంది రోగులను పరీక్షించి వారికి సేవలందించారు. అనంతరం మధ్యాహ్నం విజయవాడకు చెందిన నయన కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఎం.కిరణ్మయి పర్యవేక్షణలో వైద్యులు ఎం.కష్ణమూర్తి 79 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం కంటి డ్రాప్స్ ను అందజేశారు. ఈ వైద్యశిబిరాన్ని గ్రామ ప్రముఖులు వేమూరి రత్నగిరిరావు, వేమూరి వెంకట సుబ్బారావు, దిలీప్ లు పర్యవేక్షించారు.

'ఇదేం కర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రనికి కార్యక్రమం జరిగింది.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న గన్నవరం మండల అధ్యక్షుడు జాస్తి వెంకటేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు పలగాని బాలకష్ణ, కోమలి జగదీష్, పెరుమాళ్ళ లక్ష్మయ్య, పలగాని శ్రీను నాగరాజు, కే రంగారావు, వరి శ్రీనివాస్ సిహెచ్ హరి తరులు పాల్గొన్నారు. జగన్ ఓడిపోతేనే ఈ రాష్ట్రానికి మనుగడ ఉంటుందని ఇంటింటా ప్రచారం చేశారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు** : ఉంగుటూరు మండలంలోని లంకపల్లి గ్రామంలో టిడిపి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం జరిగింది. టిడిపి మండల అధ్యక్షులు డాక్టర్ ఆరుమళ్ల వెంకటకృష్ణారెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్ఛార్జి యాయర రమేష్, జల్లిడ వాసు, జల్లిడ శ్రీమన్నారాయణ, వేయునిడు సాంబ శివరావు, వేయునిడు శ్రీనివాసరావు, పూర్ణచంద్రరావు, అశోక్, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

200వ రోజుకు అన్నదానం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

గత కొంతకాలంగా మచిలీపట్నం నియోజకవర్గంలో పేద ప్రజల ఆకలి తీరుస్తున్న కొల్లు ఫౌండేషన్ నిర్వహిస్తున్న నిత్య అన్నదానం 200వ రోజుకి చేరుకుంది.ఈ సందర్భంగా ఆదివారం స్థానిక కోనేరు సెంటర్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొల్లు ఫౌండేషన్ అధినేత కొల్లు రవీంద్ర ,మరియు తెదేపా రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్య , మరియు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

నేడు స్విమ్మింగ్ పూల్, జిమ్ ప్రారంభం

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : జలకాలటలకు సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకున్న స్విమ్మింగ్ పూల్, యువత ఫిట్నెస్ జిమ్ ప్రారంభించేందుకు స్పోర్ట్స్ అథారిటీ అధికారులు సర్వం సిద్ధం చేశారు. రాష్ట్ర స్పోర్ట్స్ అథారటీ (శాప్) ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి సోమవారం ప్రారంభించనున్నారు. జిల్లా ముఖ్యకేంద్రమైన మచిలీపట్నం జెడ్పీ సెంటరులో స్పోర్ట్స్ అథారిటీ అధ్వర్యంలో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేశారు. టిడిపి హయాంలో స్థానికుల నాయకుల నిర్వాకం కారణంగా ఇది మూత పడింది. అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పూర్వ వైభవం తెచ్చేందుకు పునరఃప్రారంభానికి ప్రయత్నాలు చేశారు. స్విమ్మింగ్ పూల్ సిద్ధం చేయటంతో పాటు క్రీడా ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు 2 లక్షలకు పైగా నిధులు స్పోర్ట్స్ అథారిటీ అధికారులు మంజూరు చేశారు. యువత కొరకు అదే ప్రాంగణంలో జిమ్ కూడా ఏర్పాటు చేశారు. జిమ్ కోసం అధునాతన పరికరాలు స్పోర్ట్స్ అథారిటీ సరఫరా చేసింది. స్పోర్ట్స్ అథారిటీ కార్యకలాపాలు విజయవాడ కేంద్రంగా జరిగేవి. అయితే జిల్లాల ఏర్పాటుతో బందరులో స్పోర్ట్స్ అథారిటీ కార్యాలయం వచ్చింది. దీంతో కష్ణా జిల్లాలో స్పోర్ట్స్ కార్యకలాపాలు చూసేందుకు చీఫ్ కోచ్ను నియమించారు. జెడ్పీ సెంటరులో ప్రస్తుత స్పోర్ట్స్ అథారిటీ కార్యాలయం ఉన్న చోటే క్రీడా మైదానాన్ని విస్తరించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. దాంతో పాటు కబ్జాకు గురైన విలువైన స్థలాన్ని కాపాడుకునే ప్రయత్నాలు కూడా సాగుతున్నాయి. జిల్లా కలెక్టర్ స్పోర్ట్స్ అథారిటీ కార్యకలాపాలపై దష్టి సారించాలని త్వరలో ఇదే ప్రాంగణంలో క్రీడాకారులు తమకు ఆసక్తి ఉన్న క్రీడల్లో రాణించే విధంగా తర్ఫీదు పొందాలని స్థానికులు కోరుకుంటున్నారు.

కమలమ్మ మృతికి సంతాపం

ప్రజాశక్తి-గన్నవరం : సిపిఎంలో కుటుంబ సభ్యులంతా పనిచేయడం ద్వారా ఇంటికి వచ్చే కార్యకర్తలకు సేవలు అందిస్తూ ఎర్రజెండా అభివృద్ధిని ఆకాంక్షించిన గొప్ప మహిళ కమలమ్మ అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్ళం వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు, మండల నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు అన్నారు. సిపిఎం పార్టీ సీనియర్ నాయకురాలు, గన్నవరం సొసైటీ పేటకు చెందిన కామినేని కమలమ్మ (95) వృద్ధాప్యంతో మరణించారు. ఆమెకు నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆదివారం గ్రామంలో అంతిమయాత్ర జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లా డుతూ.. కమలమ్మ భర్త రామచంద్రరావు, ఆమె నలుగురు కుమారులు సిపిఎం పార్టీకి ఎంతో అనుబంధంగా ఉండటంతో పాటు ప్రజా సంఘాల్లో పనిచేసి పార్టీ అభివద్ధికి సహకరించారని తెలిపారు. రామచందద్రావు సుందరయ్య తో కలిసి పని చేసిన విషయాన్ని గుర్తు చేశారు. భర్త అడుగుజాడల్లోనే ఆమె నడిచినట్లు తెలిపారు. సిపిఎం గ్రామ నాయకులు గుండె మెడ ఉదయ భాస్కరరావు, సాంబశివరావు, మిరప నాగేశ్వరరావు, మూర్తి, రాజేశ్వరరావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. సిపిఎం పార్టీ తరపున ప్రగాఢ సంతాపం తెలియజేయడంతో పాటు కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గుడివాడ : రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు రైల్వే ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గుడివాడ రైల్వేపోలీసు పరిధిలోని 49/42-44, పరిధిలోని మోటూరు రైల్వే ట్రాక్పై సుమారు 50సంవత్సరాల గుర్తు తెలియని వ్యక్తి విజయవాడ నుండి భీమవరం వెళ్ళే రైలు కిందపడి మృతి చెందింనట్లు తెలిపారు. అతడు నలుపు రుంగు షర్టు, పచ్చ, ఎరుపు రంగు లుంగి ధరించనట్లు, చేతిపై లవ్ సింబల్, పావురం పచ్చబోట్టు ఉన్నట్లు తెలిపారు. మృతుడి ఆచూకి తెలసిన వారు గుడివాడ ప్రభుత్వ రైల్వేపోలీసు స్టేషన్లో తెలియజేయాలని ఎస్ఐ వెంకటేశ్వర్లు తన ప్రకటనలో కొరారు.

చోరీ కేసులో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-గుడివాడ : డిసెంబర్ నెల 2 వ తేదీన లింగంపల్లి నుండి నరసాపురం ఎక్స్ ప్రెస్లో వెళ్తుతున్న ప్రయాణికుల వద్ద నుండి సుమారు రూ. 10లక్షల విలువైన 412 గ్రాముల బంగారు ఆభరణాలు, ఇతర వస్తువులు దొంగతనం జరిగిన కేసులో పోలీసులు పురోగమనం సాధించారు. రైల్వే ఎస్.ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివారల ప్రకరం ఈ కేసుకు సంబందించి గుడివాడ రైల్వే పోలీస్ స్టేషన్లో నమోదైన కేసు దర్యాప్తుపై రైల్వే ఎస్పి విశాల్ గున్ని, డిఎస్పి పి.నాగరాజరెడ్డిల ఆదేశాలు మేరకు కేసు దర్యాప్తు అధికారైన కే.సాయినాథ్, విజయవాడ ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ టి. చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్పిఎఫ్ సిఐడి ఇన్స్పెక్టర్ సిబ్బంది సహాయంతో ప్రత్యేక బందాలను ఏర్పాటు చేశారు. ఈ కేసుకు సంబంధించిన నిందితుడు గుంటూరుకు చెందిన వెలువోలు వెంకటేష్ను అరెసు చేశారు. ముద్దాయి నుండి 7 దొంగతనం కేసులకు సంబంధించిన పలు బంగారు ఆభరణాలు, మూడు లాప్టాప్లు, సెల్ ఫోన్లు, ఒక బైక్ను కొన్ని ఎలక్ట్రానిక్ వస్తువులను మొత్తం కలిపి సూమారు పది లక్షల రూపాయల చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఈ చోరీ కేసులో ప్రతిభ చూపిన గుడివాడ పోలీస్ సిబ్బంది సాయికష్ణ, గుమ్మడి అజయ్, ఆర్ పిఎఫ్ సబ్ ఇన్స్పెక్టర్లు సతీష్, అక్బర్‌లను ఉన్నతాధికారులు అభినందించినట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

నేడు 'స్పందన' కార్యక్రమం

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా) : కృష్ణా జిల్లా మచిలీపట్నం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10: 30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ భాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా శాఖల ఉన్నతాధికారులు ఉదయం 10 గంటలకు స్పందన కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.

గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు

- ఎన్‌టిఆర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జమలపూర్ణమ్మ

ప్రజాశక్తి-విజయవాడ

గ్రంథాలయాల అభివృద్ధికి పలు చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జమలపూర్ణమ్మ తెలిపారు. ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఎన్‌టిఆర్ జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి కావాల్సిన నిధులు మంజూరు చేయించడంలో కానీ, సెస్ రూపంలో స్థానిక సంస్థల నుంచి రావాల్సిన డబ్బును రాబట్టంలో పలు చర్యలు తీసుకుంటున్నామన్నారు. విజయవాడ నగరం బందర్ రోడ్డులో ఉన్న ఠాగూర్ గ్రంథాలయం అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, దీని అభివృద్ధిలో భాగంగా జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు రూ. 55 లక్షలు మంజూరు చేశారని అన్నారు. ఈ నిధుల ద్వారా గ్రంథాలయం వెనుకబాగంలో చుట్టూతా ఉన్న ఖాళీ స్థలంలో షెడ్డు వేసి, పాఠకులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు.అలాగే పెనమలూరులో నాలుగు సెంట్లు స్థలం సేకరించి, గ్రంథాలయానకు నూతన బిల్డింగ్ నిర్మాణం చేయడం జరిగిందన్నారు. కానూరులో కూడా గ్రంథాలయం కోసం నాలుగు సెంట్లు స్థలం సేకరణ చేశామన్నారు.జిల్లాలో ఉన్న 109 గ్రంథాలయాల్లో తక్షణం 27 గ్రంథాలయాలను అన్ని రకాలుగా అభివృద్ధి పరచాల్సి ఉందన్నారు. జగ్గయ్యపేటలో ఎపిఐఐసి ద్వారా గ్రంథాలయం సెస్ కింద రావాల్సిన బిల్లుల్లో రూ.16.55 లక్షలు వసూలు చేయడం జరిగిందన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ సెస్ ద్వారా గ్రంథాలయ సంస్థకు చెల్లించాల్సిన రూ. 80 కోట్లకు గాను కేవలం ఒక కోటి మాత్రమే ఇచ్చిందని, మిగిలిన బకాయిని సంబంధిత అధికారులు ద్వారా రాబట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని చైర్మన్ పూర్ణమ్మ తెలిపారు.

వీటితోపాటు మిగిలిన గ్రంథాలయాలకు పుస్తకాలు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పన కోసం పలు రకాల చర్యలు తీసుకుంటున్నామని, నిరంతరం జిల్లాలో పర్యటిస్తూ... జిల్లా స్థాయి అధికారులకు విపరిస్తూనిధులు మంజూరు చేయించడానికి తనవైన ప్రయత్నాలు చేస్తున్నట్లు చైర్మన్ తెలిపారు.

గ్రామీణ ప్రాంతాలకు ఆయుర్వేదాన్ని విస్తరింప చేయడమే లక్ష్యం

ప్రజాశక్తి - గంపలగూడెం : ఆసుపత్రులకు దూరంగా ఉండే గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆయుర్వేదాన్ని దగ్గర చేయడమే తమ లక్ష్యం అని గుడివాడకు చెందిన ప్రముఖ ఆయుర్వేద ఔషధాల తయారీ వ్యవస్థాపకులు ప్రతాప్ అన్నారు. ఆదివారం గంపల గూడెం మండలం ఊటుకూరు గ్రామంలో గల సిద్ధార్థ విద్యాలయములో ఆ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతాప్ మాట్లాడుతూ, ఆయుర్వేదం మన భారతీయ ప్రాచీన వైద్య విధానమని దీని యొక్క మూలాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, ఓ చక్కటి ప్రామాణికమైన, శాస్త్రీయమైన మందులను తయారు చేస్తున్నట్లు వివరించారు. వెనుకబడిన ప్రాంతాలకు ఈ వైద్యాన్ని అందించాలనే ఆసక్తితో ఇక్కడ ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, రోగులు వెరసి 250 మంది వైద్య శిబిరంలో పాల్గొని వైద్యాన్ని సేకరించారు. ఆయుర్వేద వైద్యులు డా: రేణుక, లావణ్యలు వైద్య సేవలు అందించగా, పాఠశాల వ్యవస్థాపకులు చెరుకూరి కష్టారావు, పుర ప్రముఖులు పలువురు పాల్గొన్నారు

సమస్యలు పరిష్కరించాలని 108 ఉద్యోగుల వినతి

ప్రజాశక్తి-తిరువూరు : తమ డిమాండ్లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయా లని కోరుతూ 108 ఉద్యోగులు ఎమ్మె ల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధికి ఆదివారం తిరువూరులో వినతిపత్రం అందజేశా రు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రతిపక్ష హోదాలో చేసిన పాదయాత్ర లో అధికారంలోకి వస్తే 108 ఉద్యోగు లను కాంట్రాక్ట్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీయి చ్చారని, కానీ అధికారంలోకి వచ్చి మూడేళ్ళ అయినా నేటికి హామీని అమలుచేయలేదని108 ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కూరపాటి రాఘవులు తెలిపారు. ఇచ్చి న హామీని అమలుచేసి, రాష్ట్ర వ్యాప్తం గా విన్నవిన్న కారణాలతో తొలగించిన 108 ఉద్యోగులను విధుల్లో తీసుకోవా లని తదితర డిమాండ్లను పరిష్కరిం చాలని డిసెంబర్ 15వ తేదీన ప్రభు త్వానికి, ఐఎంఎస్ యాజమాన్యా నికి సమ్మె నోటీసు ఇచ్చినట్లు రాఘవు లు తెలిపారు. ఈనెల 15వ తేదీ లోపు సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా తాము విధులకు గైర్హజరవు తామని ఆయన వెల్లడించారు. ఈకా ర్యక్రమంలో అసోసియేషన్ నాయకు లు వెంకటేశ్వరరావు, లక్ష్మణరెడ్డి, దావీద్ పాల్గొన్నారు.

నేటి నుండి ఆంధ్ర జ్యూయలరీ గ్రాండ్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి-నందిగామ : ఈ నెల 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు ఆంధ్ర జ్యూయలరీ గ్రాండ్ ఎగ్జిబి షన్ జరుగుతుందని నందిగామ ఆంధ్ర జ్యూయలరీ అధినేత షేక్ ఖాదర్ మస్తాన్ తెలి పారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రా జ్యూయలరీ నందు కిషన్ డైమాండ్ అండ్ గోల్డు జ్యూయలరీ బ్రాండెడ్ ఐటమ్స్ హోల్ సేల్ అండ్ రిటైల్ ధరలకే నాణ్యమైన ,మన్నికైనవి క్రయ విక్రయాలు చేయటం జరుగుతుందని తెలిపారు. కిషన్ డైమాండ్ రింగ్, నక్లెస్, జూకాలు, చెవిబిట్లు, డైమాండ్ చైన్స్, నాంతాడు, నల్ల పూస బంగారు గొలుసులు నాణ్యమైన సరసమైన ధరలకు విక్రయిం చటం జరుగుతుందని తెలిపారు.పూర్తి వివరా లకు ఆంధ్ర జ్యూయలరీ, మెయిన్ రోడ్డు, నందిగామ, సెల్ నెం.9440 979144 సంప్రదించగలరని తెలిపారు.

42వ డివిజన్‌లో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి-వన్‌టౌన్: 42వ డివిజన్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని స్థానిక డివిజన్ అధ్యక్షులు యేదుపాటి వెంకటరమణ ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కార్యాలయ కార్యదర్శి సారేపల్లి రాధకృష్ణ, రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎం.ఎస్ బేగ్, మాజీ కార్పొరేటర్ యేదు పాటి రామయ్య, డివిజన్ కార్యదర్శి సీత చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

- యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌పి మనోహర్‌కుమార్

ప్రజాశక్తి-నందిగామ : సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్పి మనోహర్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నందిగామ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా ఆఫీస్ బ్యారర్స్ సమావేశం యు టి ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ కె.శ్రీనివాసరావు, ఏ సుందరయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంకు ముఖ్య అతిథిగా హాజరైన యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మనోహర్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వారం రోజులలో రద్దు చేస్తానన్న సిపిఎస్ మూడున్నర సంవత్సరాలైనా గాని రద్దు చేయకపోగా జి.పి.ఎస్ స్కీం ప్రవేశ పెట్టడాన్ని తప్పుపట్టారు. మేనిఫెస్టో హామీ మేరకు సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న డిఏ లు విడుదల, మరియు పెండింగ్ లో పి. ఎఫ్, ఏ పి జీ. ఎల్. ఐ ,ఈ .యల్ బకాయిలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందరయ్య మాట్లాడుతూ మూడు, నాలుగు , ఐదు తరగతుల విలీనాన్ని సంబంధించిన 117 జీవోని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జనవరి 22న నందిగామ లో జరుగు యూటీఎఫ్ ఎన్టీఆర్ జిల్లాకౌన్సిల్ సమావేశాలు జయప్రదం చేయాలని కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వర్ రావు కోరారు.ఈ కార్యక్రమంలో యు టి ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా గౌరవ అధ్యక్షులు మచ్చా శ్రీనివాస్ , జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. కష్టయ్య, జిల్లా కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు పులి శ్రీనివాసరావు, కే గంగరాజు ,బి సూర్యనారాయణ పి. భవాని,రత్న కమల్ బాబు , రెడ్ స్టార్ పాల్గొన్నారు .

చంద్రబాబు, పవన్‌వి చీకటి ఒప్పందాలు : సామినేని

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

2024 అసెంబ్లీ ఎన్నికలలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కలిసి పోటీ చేస్తామని చెప్పటం కాదు దమ్ము, ధైర్యం ఉంటే ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనేది ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. ఆదివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ ఒకటి అనేది ప్రజల ప్రాణాలు కాపాడి, శాంతి భద్రతల సమస్య రాకుండా చూడటానికి ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ఈ జీవో కి వ్యతిరేకంగా కలుస్తున్నామని పైకి చెప్పున్నా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు లోపల చీకటి ఒప్పందాలు చేసుకోవడానికి కలిశారన్నారు. దత్తత తండ్రిని దత్తపుత్రుడు కలవడం ఆశ్చర్యం లేదు కానీ జనసేన కార్యకర్తలకు ఏమి సమాధానం చెప్తావని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కొనే దమ్ము లేక టిడిపి, జనసేనలు కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తాం అనటం వారి అభద్రత భావానికి అర్థం పడుతుందని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో 175 అసెంబ్లీ సీట్లు గాను 175 గెలిచి వైసిపి ప్రభుత్వం చరిత్ర సృష్టిస్తుందన్నారు.

దుర్గమ్మ దేవాలయానికి ధాన్యాలు అందజేత

ప్రజాశక్తి - వన్‌టౌన్

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి హైదరాబాద్‌కు చెందిన కె. మౌనిక రెడ్డి (అమెరికా), శిరీష రెడ్డి శ్రీ అమ్మవారికి మహానైవేద్యం నిమిత్తం గుంటూరు జిల్లా అత్తోట గ్రామంకి చెందిన రైతు యర్రు బాపారావు ద్వారా 365 రోజులకు ఎటువంటి రసాయనములు లేకుండా గో -ఆధారిత ప్రకృతి వ్యవసాయం (ఆర్గానిక్) ద్వారా దేశవాళీ వరి విత్తనములతో పండించిన వైవిధ్యమైన 365 రకములైన బియ్యపు ధాన్యములనుఆలయ కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబని కలిసి 21 రకాలు దేవస్థానానికి ఆదివారం అందజేశారు. 365 రోజులపాటు రోజుకు ఒక రకం చొప్పున 365 రకముల బియ్యపు ధాన్యమును అమ్మవారి మహా నైవేద్యం నిమిత్తం అందజేజేసినట్లు తెలిపారు.

వైభవంగా పుష్పయాగం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని శ్రీ రంగనాయక స్వామి వారి ఆలయంలో ఆదివారం పుష్పయాగ ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. భక్త బృందం ఆధ్వర్యంలో 11 రకాల పూలు ఒక్కొక్కటి 11 కేజీలు చొప్పున వివిధ రకాల పూలతో పుష్పయాగం నిర్వహించారు. ఆలయ అర్చకులు తిరునగరి రామకష్ణమాచార్యులు ఆధ్వర్యంలో మహా సుదర్శన లక్ష్మీనారాయణ హోమం నిర్వహించారు. పూజా దాతలు హోమ మరియు పుష్పయాగ కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీరామ్ బదరి నారాయణ, పెద్ద సంఖ్యలో ప్రముఖులు, భక్తులు స్వామివారిని దర్శించారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు.

ఏపీ డెయిరీ మాజీ డైరెక్టర్ వేమా మృతి

ప్రజాశక్తి-కంచికచర్ల : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ డెయిరీ మాజీ డైరెక్టర్, విజయడైరీ మాజీ జనరల్ మేనేజర్ వేమా రాఘవరావు (82) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. కంచికచర్ల కు చెందిన ఆయన ఉన్నత చదువులు చదివి విజయడైరీలోనూ, ఏపీ డెయిరీ లోనూ ఉన్నతోద్యోగిగా చేసి పదవీ విరమణ చేశారు. అనంతరం కుటుంబంతో విజయవాడ లో నివాసం ఉంటున్నారు. కొంత కాలంగా అనారోగ్యానికి గురైన ఆయన విజయవాడ లో ఆసుపత్రి లో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. ఆయనకు భార్య, కొడుకు, కుమార్తె ఉన్నారు. కొడుకు అమెరికా లో సాఫ్ట్వేర్ రంగంలో పనిచేస్తున్నాడు. కంచికచర్ల మాజీ సర్పంచ్ దివంగత వేమా నరశింహారావు కు రాఘవరావు స్వయానా సోదరుడు, కంచికచర్ల మాజీ ఏఎంసీ చైర్మన్, సొసైటీ అధ్యక్షుడు కాలవ వెంకటేశ్వర రావు (పెదబాబు) కు స్వయానా బావ.ఆయన మత దేహాన్ని కుటుంబ సభ్యులు కంచికచర్ల లోని స్వగృహానికి తరలించారు. రాఘవరావు మతి పట్ల మాజీ హోమం మంత్రి వసంత నాగేశ్వరరావు, నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు తదితరులు సంతాపం తెలిపారు. మాజీ ఎంపిపి మల్లెల పుల్లయ్య బాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ బొమ్మిశెట్టి భాస్కరరావు,. ప్రముఖ వైద్యులు, డాక్టర్ పుల్లగూర ప్రభాకరరావు, వైసిపి నాయకులు కాలవ వాసుదేవరావు, తదితరులు మృత దేహాన్ని సందర్శించి, పూల మాలలు వేసి నివాళులర్పించారు



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రావు

పూర్తిగా ధాన్యం కొనుగోళ్లు : ఎంఎల్ఎ

మొవ్వ : రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని పామర్రు శాసనసభ్యులు కైలే అనీల్ కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక రైతు భరోసా కేంద్రంలో సివిల్ సప్లై స్ డిఎం శ్రీధర్ ,వ్యవసాయ శాఖ , రెవిన్యూ అధికారులతో కలిసి దాన్యం కొనుగోలు అంశంపై సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు దాన్యం అమ్మకంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను

పరిశీలిస్తున్న కైలే అనిల్‌కుమార్

శాసనసభ్యుని దష్టికి తీసుకురాగా నాణ్యత కోల్పోయిన ధాన్యాన్ని కూడా సముచితమైన ధరకే ప్రభుత్వం ఆర్ బికేల ద్వారా సేకరిస్తోందని తమ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. మధ్యవర్తుల మాటలమాయాజాలంలో చిక్కుకొని నష్టపోవద్దని రైతులకు సూచించారు. కాటా కూలీ ,రవాణా చార్జీలు సైతం ప్రభుత్వమె చెల్లిస్తుందన్నారు.రైతుల సందేహాలను నివత్తి చేయడంతో పాటు అధికారులకు పలు సూచనలు చేశారు. ఆర్ బికే కు రైతులు అందించిన దాన్యం శాంపిళ్ళను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సమావేశంలో తహశీల్దారు ఆంజనేయ ప్రసాద్ ,ఏఓ శ్రీనివాస్ లతో పాటు పలువురు అధికార అనధికార ప్రముఖులు పాల్గొన్నారు

స్నేహమేరా జీవితం

గన్నవరం : స్థానిక వి.యస్. సెయింట్ జాన్స్ మాధ్యమికోన్నత పాఠశాలలో శనివారం పునీత మాంట్ పోర్టు విద్యాసంస్థలు హైదరాబాద్ ప్రావిన్స్ లో నెలకొన్న 18 పాఠశాల పూర్వ విద్యార్థుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయా పాఠశాలల పూర్వవిద్యార్థుల కమిటీ నుండి 5 సభ్యులు, పాఠశాల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు. మొత్తం 80మంది పూర్వ విద్యార్థులు , 25 బ్రదర్స్ పాల్గొన్నారు. ఆయా పాఠశాలు నేర్పిన ప్రేమ - సేవా అనే మోటో తో పనిచేస్తామని , సమాజాభివద్ధికి తమ వంతు సాయం చేస్తామని వారు ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమం ఆద్యాంతం ఉల్లాసంగా, ఉత్సాహంగా నడిచింది. 1997-98లో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు హాజరయ్యారు. గురువులు , నాటి పాఠశాల ప్రిన్సిపాల్స్ లను ఘనంగా సన్మానించారు. ప్రస్తుత ప్రిన్సిపాల్ రెవ. బ్రదర్ సంతోష్ కుమార్ మాట్లాడారు.

ఎమ్మెల్యే పరామర్శ

ఘంటసాల : ఘంటసాల మండలం శ్రీకాకుళం పంచాయతీ శివారు సూరపనేనివారిపాలెం గ్రామానికి చెందిన 10వ తరగతి విద్యార్థి కొక్కిలిగడ్డ సాకేత్ ఇటీవల జరిగిన రోడ్డు

పరామర్శిస్తున్న సింహాద్రి రమేష్‌బాబు

ప్రమాదంలో చికిత్స పొందుతూ మతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కడవకొల్లు నరసింహారావులు సాకేత్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేత చిట్టూరి రమేష్ బాబు, వైసీపీ నేతలు రావూరి శ్రీనివాసరావు (వాసు), శేఖర్ బాబు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.ఆపదలో ఉన్న వారిని ఆదుకునే ఆపద్బాంధవుడు శ్యామ్ కిషోర్ నాయుడు అని వైసిపి జిల్లా కార్యదర్శి కొండవీటి కష్ణమూర్తి అన్నారు. శ్రీకాకుళం గ్రామానికి చెందిన తానేటి రమణ పక్షవాతంతో బాధపడుతూ మంచానికే పరిమితమైంది. ఈ విషయాన్ని కొండవీటి కష్ణమూర్తి ద్వారా తెలుసుకున్న అవనిగడ్డకు చెందిన శ్రీరామా వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు ఆదివారం తానేటి రమణ పరిస్థితి గమనించి చలించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ.6 వేల నగదు సహాయాన్ని రమణ కుటుంబ సభ్యులకు అందజేశారు. పూర్తిగా మంచానికే పరిమితమై మాట్లాడలేని స్థితిలో ఉన్న రమణను ఆదుకున్న శ్యామ్ కిషోర్ నాయుడుకి కుటుంబ సభ్యులు కతజ్ఞతలు తెలిపారు.

వికెఆర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-గన్నవరం

ఆప్యాయత పలకరింపులు.. నాటి తీపి జ్ఞాపకాల నెమర వేతలు... చిలిపి పనులతో పులకరింపులు..జోకులతో కేరింతలు.. జీవితంలో సాధించిన విజయాలను పంచుకుని.. స్నేహమేరా జీవితం... అంటూ ఆ పాత మిత్రుల కలయికతో, ఎంతో ఆనందంగా ఆదివారం గన్నవరం మండలం కేసరపల్లి ఎయిర్ పోర్ట్ ఎదురుగా ఉన్న వికెఆర్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఇతర దేశాల నుండి వచ్చిన విద్యార్థులతో పాటు ఇతర రాష్ట్రాలు, ముఖ్య పట్టణాలలో నుంచి, గ్రామీణ ప్రాంతాల నుంచి అప్పటి విద్యార్థులందరూ ఒకే చోట కలిసి పండుగ వాతావరణాన్ని మైమరపించేలా సందడి చేశారు. సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు బ్యాచ్ ల వారీగా కలిసి వారి అనుభవాలు, కాలేజీతో వారికున్న అనుబంధాలు నెమరు వేసుకుంటూ ఎంతో ఆనందంగా, ఉల్లాసంగా గడిపారు. ఈ విధంగా ప్రతి నూతన సంవత్సర ప్రారంభంలో కలుసుకునేలా చేసిన కళాశాల పూర్వ విద్యార్థుల కమిటీ సభ్యులకు ప్రతి ఒక్కరు ధన్యవాదాలు తెలియజేశారు. ముందుగా వేములపల్లి కోదండరామయ్య, లక్ష్మీ అన్నపూర్ణమ్మ దంపతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇటీవలే మరణించిన వికెఆర్ కళాశాల వ్యవస్థాపక ప్రిన్సిపాల్ తాతినేని శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేయడంతో పాటు మౌనం పాటించి సంతాపాన్ని తెలిపారు. అనంతరం పూర్వ విద్యార్థుల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మూల్పూరి వెంకట లక్ష్మీప్రసాద్, నాదెండ్ల బాలమురళీకష్ణ లు స్వాగతోపన్యాసం చేశారు.మాజీ ప్రిన్సిపాల్ వి.స్వర్ణకుమారి, రిటైర్డు అధ్యాపకులు మద్దుకూరి విజయకుమార్, మాలెంపాటి ప్రభాకర చౌదరి, కె.ఆంజనేయ ప్రసాద్, ఎమ్ ఎస్ రాంబాబు, పూర్వ విద్యార్థులు తాతినేని రవికుమార్, కొత్తంగి. శ్రీనివాసరావు, హేమసుందర్, మూల్పూరి మాధవన్ కళాశాలలో చదువుకోవడం, ఉద్యోగం చేయడం వల్ల కలిగిన ప్రయోజనాలు తెలియజేశారు. తానా మాజీ అధ్యక్షులు టిబిఆర్ ప్రసాద్ మాట్లాడారు. కళాశాల అధ్యక్షులు వెంకట్ మొటపర్తి, మాజీ అధ్యాపకులు గన్న వెంకట్రావు, ప్రభుత్వ అధికారులు, పోలీస్ అధికారులు, రాజకీయ నాయకులు, ఉన్నత స్థాయిలో స్థిరపడిన ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, కళాశాల ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థుల కమిటీ మెంబర్ రాంబాబు సమన్వయకర్తగా వ్యవహరించారు.

వికెఆర్‌లో సమావేశమైన పూర్వ విద్యార్థులు

పేదలపై వైసిపి ప్రభుత్వం భారాలు : కొల్లు

కలెక్టరేట్ (కృష్ణా) : రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి అన్ని వర్గాల ప్రజల పై భారాలు మోపుతుందని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు.కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో ఆదివారం మచిలీపట్నం నగరంలో క్లస్టర్ నెంబర్ 6 డివిజన్ నెంబర్ 36 లిఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ల బుల్లయ్య,మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ ,మాజీ జెడ్పీటీసీ సభ్యులు లంకే నారాయణ ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జి అక్కు మహంతి రాజా , కార్పొరేటర్ రాము డివిజన్ ఇంచార్జి మురాల. ప్రసాదు . బూత్ ఇంచార్జ్. మస్తాన్ జానీ ,ఎన్. రవికుమార్,గడ్డం రవికుమార్ భాషా ప్రభు , గుప్తా ,వన్నం రెడ్డిప్రసాద్ పులవర్తి నటరాజ్ , మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **పమిడిముక్కల :** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ పరిపాలన అవినీతిమయమని టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్ల కుమార్ రాజా విమర్శించారు. పమిడిముక్కల మండలంలోని మంటాడ గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ల కుమార్‌రాజా మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను సైతం పక్కదారి పట్టిస్తుండటం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మర రామారావు, జక్కా శ్రీనివాసరావు, ఆలీ అబ్బాస్, యార్లగడ్డ రాజేంద్రప్రసాద్, వెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణ, ఉమ్మడిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

స్నేహితులు, గురువుల కలయిక ఆనందం : సింహాద్రి

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1978-80 సంవత్సరాల్లో ఇంటర్మీడియట్ విద్యను

గురువులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే,పూర్వ విద్యార్థులు

అభ్యసించిన విద్యార్థుల ఆత్మీయ సమావేశంలో పాల్గొని ఆనాటి స్నేహితులు గురువులను కలుసుకోవడం మధురానుభూతిగా ఉందని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఆనందం వ్యక్తం చేశారు. ఆదివారం జూనియర్ కళాశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారి తోటి స్నేహితులైన ఎమ్మెల్యే రమేష్ బాబు కుటుంబ సమేతంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ గురువులను ఎప్పుడూ గౌరవించామన్నారు. కళాశాలలో ఆనాడు జరిగిన సంఘటనలను గుర్తుచేశారు. ఆనాటి ఉద్యమాల సంఘటనలను గుర్తుచేశారు. టీచర్ ట్రైనింగ్ సెంటర్లో ఎక్కువ సీట్లు ఏర్పాటు చేయాలని చేసిన ఉద్యమ సందర్భంగా పోలీస్ కాల్పుల్లో అసువులు బాసిన తలసిల రాజబాబును ఒకసారి స్మరించుకున్నారు. కళాశాల అభివృద్ధి కోసం నిరంతరం కషి చేశామన్నారు. ఇక్కడే చదువుకొని తిరిగి ఈ ప్రాంతానికి ఎమ్మెల్యే కావడం ఆనందంగా ఉందని ఈ నియోజకవర్గానికి తన ద్వారా అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఏటి మొగ బ్రిడ్జి నిర్మాణానికి రూ 160 కోట్లు మంజూరు చేయించానన్నారు. దివిసీమలో 16 వేల ఎకరాల నిషేధిత భూముల కు విముక్తి కలిగించి రైతులకు మేలు చేశానన్నారు. అనంతరం ఎమ్మెల్యే రమేష్ బాబు దంపతులతో పాటు కళాశాల విశ్రాంతి ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు జీవో నాగభూషణం ఇప్పటి ప్రిన్సిపాల్ దుర్గా రమేష్ తో పాటు ఆనాటి జువాలజీ లెక్చరర్ రాధాకృష్ణలను దుశ్శాలువాలు, పూలదండలతో ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పరిశీలకులు కడవకొల్లు నరసింహారావు, మాజీ ఎన్జీవో నాయకులు అబ్దుల్ అజీజ్, పరుచూరి దుర్గాప్రసాద్, కంఠమనేని రాజగోపాల్, లుక్కా నాంచారయ్య, విశ్రాంతి పీఈటి చలపతిరావు, ఆనాటి మిత్రులు హాజరై పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.

సంక్రాంతికి 26 ప్రత్యేక బస్సులు : డిఎం

ప్రజాశక్తి-అవనిగడ్డ

రాబోయే సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని అవనిగడ్డ ఏపీఎస్ఆర్టీసీ హైదరాబాద్ నుంచి వచ్చే ప్రయాణికుల సౌకర్యార్థం హైదరాబాదు లోని వివిధ ప్రదేశాల నుండి అవనిగడ్డకు రెగ్యులర్ సర్వీసులతోపాటు అదనంగా 26 ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపునున్నట్లు డిపో మేనేజర్ కె.హనుమంతరావు తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ప్రత్యేక బస్సులు ఈనెల ఆరోతేదీ నుంచి 13వ తేదీ వరకు ఏర్పాటు చేశామన్నారు. ఈ బస్సుల్లో ఎలాంటి అదనపు చార్జీలు లేకుండా సాధారణ చార్జీలతో నడపనున్నట్లు చెప్పారు. అప్ అండ్ డౌన్ టికెట్స్ ఒకేసారి బుక్ చేసుకుంటే చార్జీలో 10 శాతం తగ్గింపు, ఐదుగురి కంటే ఎక్కువ మంది గ్రూప్‌గా బుక్ చేసుకుంటే ఐదు శాతం రాయితీ ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ ప్రత్యేక బస్ సర్వీసులు బిహెచ్ఇఎల్, కెపిహెచ్, మియాపూర్, ఈసీఐఎల్, ఎస్ఆర్ నగర్ నుండి బయలుదేరుతాయని తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా అవనిగడ్డ పరిసర ప్రాంతాలకు విచ్చేసే ప్రజలు ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్టీసీ బస్సుల్లో సురక్షితంగా ప్రయాణం చేయాలని డిఎం కోరారు.



ఆక్వాను వ్యవసాయరంగంగా గుర్తించాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ

దేశానికి కోట్లాది రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించి పెడుతున్న మత్స్యరంగానికి వ్యవసాయ హోదా కల్పించాలని ఎపి సంప్రదాయ మత్స్యకారుల సేవా సంఘం ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన అవనిగడ్డలో విలేకరులతో మాట్లాడారు. దేశంలో కోటి 20 లక్షల మంది ప్రజలకు ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ఉపాధి కల్పిస్తున్న మత్స్య రంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. వ్యవసాయ రంగంతో సమానంగా మత్స్య రంగానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలన్నారు. రుణ సదుపాయం కోసం ప్రత్యేకంగా ఫిషరీస్ బ్యాంకులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు కోలా బాలాజీ పాల్గొన్నారు.

సామాజిక సేవల్లో 'లయన్స్' ముందంజ

ప్రజాశక్తి-పమిడిముక్కల

పేదలకు సహాయం చేయడంలో తమ క్లబ్ ముందుంటుందని ఉయ్యూరు రోటరీ క్లబ్ అధ్యక్షులు సి హెచ్ టి వెంకటేశ్వరావు అన్నారు శనివారంనాడు పమిడిముక్కల మండలంలోని మంటాడ, రెడ్డిపాలెంలో బీటెక్ విద్యార్థినికి చదువు నిమిత్తం రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని ఆయన అందజేశారు. ఉయ్యూరు పరిసర ప్రాంతంలో రోటరీ ద్వారా మొక్కల పెంపకానికి ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. పేదలకు ఉచితంగా బియ్యం, దుస్తులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో నాగ సుబ్రహ్మణ్యం సయ్యద్ అన్వర్, పులి శ్రీనివాసరావు, ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న ప్రతినిధులు

ఆర్థిక సహాయం అందజేత

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా)

కడప జిల్లాకు చెందిన రవి అనే వ్యక్తి బ్రెయిన్ సంబంధిత వ్యాధితో బాధపడుతుండంతో స్పందించిన బెరాక మినిస్ట్రీస్ అధినేత కిరణ్ పాల్ ఆదివారం రవి వైద్య ఖర్చులు నిమిత్తం రూ 10,300 చెక్ ను వారి కుటుంబ సభ్యులకు అందించారు.స్క్విజియోఫినియా అనే బ్రెయిన్ సంబంధిత వ్యాధితో బాధ పడుతున్నా కారణాన ఏడాది పాటు వైద్యం చేయలని వైద్యులు చూచించడంతో తమ వంతు సహాయంగా ఈ ఆర్థిక సహాయం అందించినట్లు కిరణ్ పాల్ తెలిపారు.

చెక్కును అందజేస్తున్న కిరణ్‌పాల్

స్వాతి రోడ్డులో ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి-వన్‌టౌన్: పశ్చిమ నియోజకవర్గంలోని స్వాతి రోడ్డు నుంచి చర్చి సెంటర్ వరకూ రోడ్డును ఇరువైపులా ఆక్రమించి టిఫిన్ బండ్లు, ఇతర వ్యాపారాలు నిర్వహిస్తున్న వారి ఆక్రమణల తొలగింపు ఆదివారం జరిగింది. రోడ్డుకు ఇరువైపులా అనధికారకంగా వ్యాపారాలు చేసుకుంటూ ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్న నేపథ్యంలో వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా భవానీపురం ట్రాఫిక్, లాండ్ అర్డర్ పోలీసులు ఆక్రమణల తొలగింపుకు చర్యలు చేపట్టారు. ఆదివారం కట్టుదిట్టమైన భద్రత నడుమ పోలీసులు సదరు ఆక్రమణలను తొలగించారు. ట్రాఫిక్ సిఐ రామచంద్రరావు, భవానీపురం సిఐ ఎండి ఉమర్ తమ పోలీసు సిబ్బందితో ఆక్రమణలను తొలగించారు. ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్న ఈ ఆక్రమణలపై పలువురు స్పందనలో ఫిర్యాదులు చేశారు. పోలీసులు ఈ ఆక్రమణ తొలగించడం వల్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తూ ఆటంకాలు సష్టిస్తున్న ఈ ఆక్రమ దారులు పాదచారులకు ద్విచక్ర వాహన చోదకులకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్న నేపథ్యంలో పోలీసులు స్పందించిన తీరు పట్ల స్థానికులు పోలీసులకి అభినందనలు తెలిపారు. అనధికారకంగా రోడ్లను కబ్జా చేసి వ్యాపారాలు నిర్వహిస్తే సహించేది లేదని పోలీసులు హెచ్చరించారు.

స్వాతి రోడ్డులో ఆక్రమణల తొలగింపులో పాల్గొన్న ట్రాఫిక్ సిఐ రామచంద్రరావు, భవానీపురం సిఐ ఉమర్ తదితరులు

ప్యాకర్స్ అండ్ మూవర్స్ వార్షిక సమావేశం

ప్రజాశక్తి-వన్‌టౌన్: ది విజయవాడ గుంటూరు ప్యాకర్స్ అండ్ మూవర్స్ వార్షిక సమావేశం ఆదివారం నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథులుగా ది కష్ణాజిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ గోపిశెట్టి వీర వెంకయ్య, వైస్ ప్రెసిడెంట్ కష్ణారెడ్డి, వి.వి సాంబశివరావు, ప్రాజెక్టు మేనేజర్ కోడెల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ది విజయవాడ గుంటూరు ప్యాకర్స్ అండ్ మూవర్స్ ప్రెసిడెంట్ పీవీకే ప్రసాద్ మాట్లాడుతూ రెండు సంవత్సరాలు పూర్తిచేసుకుని మూడో సంవత్సరంలో అడుగు పెట్టినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. మినీ లారీలు సిటీలో తిరగడానికిలేదని, దీనివల్ల చాలా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ జల్లా సైదులు, శ్యాంబాబు, సెక్రెటరీ మహేశ్వరరావు, ట్రెజరర్ సతీష్, దుర్గాప్రసాద్, తిరుపతిరావు, శ్రీనివాస్, శివశంకర్, గోపి, కరుణాకరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాల పంపిణీ

ప్రజాశక్తి-వన్‌టౌన్: శ్రీ నగరాలు ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నగరాల కులంలోని ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థులకు ఉపకార వేతనాలు, పుస్తకాలు, వద్ధులకు వద్ధాప్య భతి చెక్కులు, చీరలు, దుప్పట్లు పంపిణీ కార్యక్రమం ఆదివారం చిట్టినగర్‌లోని శ్రీ సీతారామస్వామి మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థాన కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగరాల ప్రముఖులు పోతిన వెంకట మహేష్, బాయన వెంకటరావు, లింగిపిల్లి అప్పారావు, రాయన ఆదిబాబు, నల్లాన సూర్యారావు, యన్.వి.రావు, శీరం వెంకటరావు, గూడేల శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షులు లింగిపిల్లి రామకృష్ణ పాల్గొన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి-వన్‌టౌన్: చనమోలు వెంకట్రావు ప్లై ఓవర్ బ్రిడ్జి పక్కన ఉన్న శ్రీ దేవి కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో ఆదివారం పుష్పయాగం వైభవంగా నిర్వహించారు. మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆయనకు శక్తి పీఠాధిపతి శ్రీ కరుమారి దాసు, ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. సుమారు 500 కిలోలు పలు రకాలైన పుష్పాలతో అమ్మవారి ఉత్సవమూర్తికి పుష్పాభిషేకం నిర్వహించారు. అనంతరం వందలాది మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర ఆర్యవైశ్య ప్రముఖులు కొండపల్లి మురళీకృష్ణ (బుజ్జి), కొత్తపేట సిఐ ఏ. సుబ్రహ్మణ్యం, ఆలయ కమిటీ సభ్యులు ఎస్ జ్ఞానేష్, యేమినేని వెంకట నాగేందర్, వెంకటేశ్వరరావు, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో విఆర్ఒ మృతి

ప్రజాశక్తి-విజయవాడ: గుణదల 26వ సచివాలయంలో విఆర్ఒగా పని చేస్తున్న కగ్గా కిరణ్‌కుమార్ (29) గుండెపోటుతో ఆదివారం మృతిచెందాడు. కృష్ణలంక 20వ డివిజన్ పెద్దివారి వీధిలో నివాసముంటున్న కిరణ్‌కుమార్‌ను ఉదయం ఆరు గంటల సమయంలో వైద్యశాలకు తరలించే లోపే మృతిచెందినట్లు డాక్టర్లు తెలిపారు. కిరణ్‌కుమార్ తండ్రి విజయవాడ నగరపాలక సంస్థలో ఉద్యోగిగా పని చేస్తున్నారు.

మొదటిపేజీ తరువాయి

లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ

నుంచి సేకరణ జరిగింది.

ప్రశ్న: ఎటువంటి వెరైటీ ధాన్యంను కొనుగోలు చేస్తున్నారు?

జ: ఎంటియు 1061, ఎంటియు 1318, ఎంటియు 1262 వంటి వెరైటీలను కొనుగోలు చేస్తుండగా, ఇవి కాకుండా ఇంకా బిపిటి రకానికి చెందిన 2286, 2287, 1100 వంటి వాటిని రైతులు సాగు చేశారు.

ప్రశ్న: ఖరీఫ్ సీజన్‌లో మొత్తం ధాన్యం సేకరణ లక్ష్యం ఎంత ?

జ: జిల్లా వ్యాప్తంగా 1.24 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేయాల్సి ఉంది.

ప్రశ్న: ఇప్పటి వరకు రైతులకు ఎంత మేర చెల్లింపు జరగాల్సి ఉంది?

జ: మొత్తం రూ.79 కోట్లు మేర చెల్లించాల్సి ఉండగా ఇప్పటివరకు రూ. 49 కోట్లు చెల్లింపులు జరిగాయి. మరో రూ.30 కోట్ల మేర రైతులకు బిల్లులు చెల్లించాల్సి ఉంది.

ప్రశ్న: ఈ ఖరీఫ్‌లో జిల్లాలో రైతులు వరి పంట ఎంత విస్తీర్ణంలో సాగు చేశారు?

జ: జిల్లా వ్యాప్తంగా 1.13 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు.

ప్రశ్న: ఈ ఏడాది ఎకరానికి దిగుబడి ఎంత వస్తుంది?

జ: ప్రస్తుత ఈ ఖరీఫ్ సీజన్‌లో ఎకరానికి 30 క్వింటాళ్ల చొప్పున మొత్తంగా మూడు లక్షల మెట్రిక్ టన్నుల మేర దిగుబడి వచ్చే అవకాశం ఉంది.

ప్రశ్న: గ్రేడ్-ఎ రకం క్వింటా ఎంత ధర నిర్ణయించారు?

జ: గ్రేడ్-ఎ మేలయిన రకం క్వింటా ధర రూ. 2060, కాగా సాధారణ రకం రూ. 2040లకు కొనుగోలు చేస్తున్నాం.

ప్రశ్న: జిల్లాలో ఎన్ని కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నారు?

జ: జిల్లా వ్యాప్తంగా 267 ఆర్‌బికెలుండగా, 190 కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు జరుగుతుంది. విజయవాడ రూరల్, తిరువూరు మండలాల పరిధిలోని గ్రామాల్లో వరి కొనుగోలు చివరి దశకు చేరింది. పెనుగంచిప్రోలు, నందిగామ, గంపలగూడెం, మైలవరం మండలాల్లో కొనుగోలు ప్రక్రియ ముమ్మరంగా జరుగుతుండగా, అలాగే జి కొండూరు, ఇబ్రహీంపట్నం, రెడ్డిగూడెం తదితర మండలాల్లో కొనుగోలు జరగాల్సి ఉంది.

ప్రశ్న: జిల్లాలో ఎన్ని మిల్లుల ద్వారా రైస్ ఆడిస్తున్నారు?

జు: జిల్లాలో ఉన్న 18 మిల్లుల ద్వారా రైస్ ఆడిస్తున్నారు. ఈ సీజన్‌లో మిల్లుల వద్ద రద్దీ ఏర్పడింది. ఉమ్మడి కృష్ణాజిల్లాగా ఉన్న కాలంలో రైస్ మిల్లులు ఎక్కువగా ఉండేవి. ప్రస్తుతం ఎన్‌టిఆర్ జిల్లాలో తక్కువ రైస్ మిల్లులు కావడంతో సమయానికి రైస్ ఆడించడం కొంత జాప్యం జరుగుతుంది. జిల్లాలోని మిల్లులన్నింటికీ రూ. 40 కోట్ల మేర బ్యాంక్ గ్యారెంటీ కల్పించాం. ధాన్యం సేకరణ కోసం బాపట్ల, ఇతర జిల్లాల నుంచి ఐదు లక్షల సంచులను తీసుకురావడం జరిగింది.

ఒక్కో ఇంటికి రూ.6 లక్షలు కేటాయించాలి

చేశారు. సిపిఎం కొండపల్లి పట్టణ కార్యదర్శి ఎం.మహేష్ మాట్లాడుతూ కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జగనన్న కాలనీలో 1,515 ఇళ్ల ప్లాట్లు కేటాయించిన ప్రభుత్వం సరైన వసతులు కల్పించడంలో విఫలమైందన్నారు. నేటికి మంచినీటి సౌకర్యం, వీధిలైట్లు, డ్రైనేజీ, రోడ్డు వంటి సదుపాయాలు కల్పించలేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆలేటి విఠలరావు, కొండలరావు, బేబీ సరోజిని, నారాయణ, బాషా, బాబ్జి, శివ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

గ్రూప్-1 పరీక్ష ప్రశాంతం

కృష్ణాజిల్లాలో పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న జెసి అపరాథిత సింగ్

ఎగ్జామ్ గ్రూప్ 1 స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 7627 మంది అభ్యర్థులకు గాను ఉదయం పరీక్షకు 4498 అభ్యర్థులు హాజరుకాగా, 58.97 శాతం హాజరు నమోదయిందని పేర్కొన్నారు. మధ్యాహ్నం పరీక్షకు 4481 మంది పరీక్షకు హాజరు కాగా 58.75 శాతం హాజరు నమోదయ్యిందన్నారు. జిల్లాలో 19 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతి కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్‌ను ఏర్పాటు చేశామన్నారు.

ఆర్చరీ జాతీయ పోటీలు ప్రారంభం

డైరెక్టర్ డాక్టర్ హెచ్.యల్.జిందల్ మాట్లాడుతూ క్రీడల్లో రాణించిన వారికి ప్రభుత్వ పరంగా మంచి ప్రోత్సాహకాలు ఉన్నాయని తెలిపారు. ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షులు చెరుకూరి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీ వరకు ఆర్చరీ పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యరకమంలో కృష్ణాజిల్లా ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షులు వి.వి.వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చెరుకూరి సత్యనారాయణ

మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

ప్రజాశక్తి-భవానీపురం: దేశంలో ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు గాంధీ నాగరాజన్ డిమాండ్ చేశారు. ఆదివారం 43వ డివిజన్ ఊర్మిళా నగర్‌లోని గాంధీ దేశం ట్రస్ట్ కార్యాలయం వద్ద నుంచి గాంధీ నాగరాజన్ తన బందంతో కలిసి ఊర్మిళానగర్ , కబేళా సెంటర్, పాల ఫ్యాక్టరీ జక్కంపూడి తదితర ప్రాంతాల్లో పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహాత్మా గాంధీ, అంబేద్కర్ ఆశయాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తేనే భారతదేశం సుభిక్షంగా వర్ధిల్లగలదని గాంధీ నాగరాజన్ చెప్పారు. కొత్తగా కడుతున్న పార్లమెంట్ భవనంకు మహాత్మా గాంధీ, బాబాసాహెబ్ అంబేద్కర్‌ల పేర్లు పెట్టి వారి శిల విగ్రహాలను అక్కడ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాంధీ ట్రస్ట్ మహిళా అధ్యక్షురాలు ఆర్.ఆర్.శివరంజని, ట్రస్టు రాష్ట్ర అధ్యక్షురాలు బంగారు భారతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సావిత్రిబాయి పూలే జయంతోత్సవాల్లో భాగంగా అలాగే తన చిన్న కుమార్తె ఆర్ఎన్ జనని పుట్టినరోజు సందర్భంగా ఇద్దరు పేద విద్యార్థులకు రూ.55 వేలు ఆర్థిక సహాయాన్ని గాంధీ నాగరాజన్ తన కుమార్తె జనని చేతుల మీదుగా అందజేశారు.

'యువశక్తి'ని విజయవంతం చేయాలి : పోతిన

ప్రజాశక్తి-వన్‌టౌన్: రాష్ట్రంలో అరాచక పాలన పోయి అభివద్ధి సంక్షేమ పాలన రావాలంటే పవన్‌కళ్యాణ్‌కి రాష్ట్ర ప్రజలు అండగా నిలవాలని, యువశక్తి కార్యక్రమం తర్వాత రాష్ట్ర రాజకీయాలు పూర్తిగా మారిపోతాయని జనసేన విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ అన్నారు. ఆదివారం యువశక్తి భారీ బహిరంగ సభను విజయవంతం చేసే ప్రచార కార్యక్రమం పశ్చిమ నియోజకవర్గంలో రెండవ రోజు సోమీ గోవింద్, రెడ్డిపల్లి గంగాధర్ల ఆధ్వర్యంలో వించిపేట ప్రాంతంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో రాష్ట్రంలో పెట్టుబడులు పరిశ్రమలు రాక సేవారంగం కనీస స్థాయిలో కూడా విస్తరించకపోవడం వలన రాష్ట్రంలో యువత భవిష్యత్తు అగమ్య గోచరంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో పల్లంటి ఆది, బంగారు శ్రీనివాస్, తుపాకుల చిన్నబాబు, వడ్డాది రామకృష్ణ, అర్జున్ కుమార్, చొక్కాకుల కిషోర్, సయ్యద్ ముబీనా, మల్లెపు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉపాధి హామీ పథకం పనులపై గ్రామసభ

ప్రజాశక్తి - మోపిదేవి

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2021-2022లో నిర్వహించిన పనులపై ఈనెల 10వ తేదీన గ్రామసభ నిర్వహించినట్లు ఎంపిడీవో పార్వతి తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ గ్రామ సభలో 2021-2022లో నిర్వహించిన పనులు, 2023లో నిర్వహించాల్సిన పనులపై ప్రజా వేదిక నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభకు మండల స్థాయి అధికారులు, ఉపాధి హామీ మెట్లు అందరూ సకాలంలో హాజరు కాగలరని ఆమె సూచించారు.

100 మందికి ఉచిత వైద్య సేవలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

గుడ్లవల్లేరు లయన్స్ సేవాభవనంలో ఆదివారం ఉచిత మధుమేహ వ్యాధి శిబిరాన్ని నిర్వహించినట్లు లయన్స్ అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ తెలిపారు. డాక్టర్ రజిని 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 15

రోజులకు సరిపడా ఉచిత మందులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ వైపిసి ప్రసాద్, రాజా, ఎం సుధాకర్, రామకృష్ణ, శ్రీరామ్మూర్తి, ఫణి గోపాల్, పరంధామయ్య, జంగం మోహనరావు పాల్గొన్నారు.

కొండాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనానికి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ కార్య నిర్వహణ

అధికారి సురేష్ బాబు తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు అమ్మవారికి పాల పొంగళ్ళు సమర్పించి మొక్కుబడులను తీర్చుకున్నట్లు తెలిపారు. యాత్రికులకు ఎలాంటి సౌకర్యాలు కలగకుండా ఆలయ సిబ్బంది చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

నిధుల దుర్వినియోగంపై చర్యలకు కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి-ఉయ్యూరు

నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్ట్ స్కీం పనిచేసే పాఠశాలల నిర్వహణ విషయంలో కృష్ణా జిల్లా విభాగం పాఠశాలల్లో అవినీతి జరిగి నిధులు దుర్వినియోగం అయ్యాయని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ ఫిర్యాదు మేరకు ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.ఆంజనేయ రెడ్డి, మేనేజర్ కె ప్రసూనాంబ ప్రమేయంతో టీచర్లుగా సంబంధంలేని వ్యక్తులైన ముగ్గురి ద్వారా సుమారు రూ.9.57 లక్షల నిధులు మళ్లించి దుర్వినియోగానికి పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై అవినీతి నిరోధక శాఖ డైరెక్టర్ జనరల్ విచారణ జరిపి నివేదికను లోకాయుక్తకు సమర్పించారు. నివేదిక పరిశీలించిన లోకాయుక్త సంబంధిత జిల్లా కలెక్టర్ కు తగు చర్యలు నిమిత్తం ఆదేశాలు జారీ చేశారు.

హ్యాండ్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక

ప్రజాశక్తి-గన్నవరం

కృష్ణాజిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గన్నవరం బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం సబ్ జూనియర్, జూనియర్స్ బాలుర జిల్లా జట్ల ఎంపికలు జరిగాయి. ఈ ఎంపికలో 80 మంది బాలురు పాల్గొన్నారు. ఒపికలు వ్యాయామ ఉపాధ్యాయులు జి.రాంబాబు, టి.శ్రీలత, ఎం.వి.సత్యప్రసాద్, జె.సింహాచలం, డి.చిన్నారావు, టి.తులసీరావు నిర్వహించారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.వి.ఆర్.కిషోర్ జిల్లాకు ఎంపికైన జట్ల వివరాలను వెల్లడించారు. ఎంపికైన జిల్లా జట్లు ఈ నెల

13,14 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్నవరం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.బాలకృష్ణమూర్తి క్రీడాకారులను అభినందించారు. సబ్ జూనియర్ జట్టులో ఎం.సుమంత్, వి.సిద్ధు,టి.సాయి కుమార్, ఎస్.పెద్దిబాబు, ఎస్.రత్నాకర్ (జెడ్‌పి హై స్కూల్,కొండపల్లి), ఎ.రామయ్య, వై.సాయి పవన్ (జెడ్.పి హైస్కూల్, అవుటపల్లి),పి.సుహర్ష్, పి.శరత్ చంద్ర (నిర్మలా హై స్కూల్, పటమట), ఎం.యువ కిషోర్, ఎస్.దుర్గాప్రసాద్ (జెడ్‌పి హైస్కూల్,ఉంగుటూరు),డి.సోమశేఖర్ (ఎస్.కె పి వి,విజయవాడ), డి.రామ్‌చంద్, సాయి ఈశ్వర్ జడ్.పి.నున్న), అబ్దుల్ రఫిఖ్ (జడ్.పి.హై స్కూల్,పటమట), వి.యువ కిరణ్ (ఉయ్యూరు), జి.అవినాష్ (వీరవనేనిగూడెం) ఎంపికయ్యారు. **జూనియర్ బాలుర జట్టు :** కె.సాయి శ్రీరామ్ (పటమట),డి.సాయి గణేష్, కె.భీమయ్య (పి.బి.సిద్ధార్థ), ఎస్.కె.ఫరుకుద్దీన్,బి.నాగ చరణ్ జీత్, ఆర్. సాయికుమార్ (శ్రీ చైతన్య), జి.బిల్ల హరి సాయిబాబు, ఎస్.శ్రీనివాస్, ఎం.లక్ష్మీనారాయణ (ఎస్ కె పి వి వి హిందూ హై స్కూల్,విజయవాడ), జి.ఫణి కుమార్(ఉంగుటూరు), ఎం.దుర్గాప్రసాద్ (విజయవాడ), జె.విజయ్ భాస్కర్ (కె.బి.ఎన్), వి.సాల్మన్ (కొండపల్లి), కె.కార్తికేయ (అవుటుపల్లి),ఎస్.ధనరాజ్ (అయోలా కళాశాల), ఎస్.మహేష్(ఎన్.ఆర్.ఆర్.,విజయవాడ) ఎంపికయ్యారు.

నిరాశాజనకంగా రబీ అపరాల సాగు

ప్రజాశక్తి-మొవ్వ

కోటి ఆశలతో రబీలో చేపట్టిన అపరాల సాగు రైతాంగాన్ని నిరాశా నిస్పృహల్లోకి నెట్టేసింది. ఖరీఫ్ సీజన్ చివరిలో మాండూస్ తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు వరి పంట దెబ్బతిని రైతులను ఆర్థికంగా కృంగదీయగా అదే

సమయంలో రబీసాగుకు సిద్ధం చేసిన అపరాల పైరు ముంపు భారిన పడి రైతాంగాన్ని మరోసారి దెబ్బతీసింది. తొలుత మొలక,రెండాకుల దశల్లో అపరాల పైరు ఆశాజనకంగా ఉండి రైతును ఊహా లోకంలో విహరింపచేసిన రబీ అపరాల సాగు అధిక వర్షాల భారిన పడి ఉరకకు మొక్కలు సగానికి సగం తగ్గిపోవడంతో రైతు పరిస్థితి అడకత్తెరలో పోక చెక్కలా మారింది. ఉన్న నాలుగు మొక్కలను కాపాడుకునే క్రమంలో కొందరు, నీటి వనరులు, పరిస్థితులు అనుకూలంగా ఉండి వ్యయప్రయాలకోర్చి దమ్ము చేయించి కొత్తగా విత్తనాలు చల్లి తిరిగి రబీ అపరాల సాగుకు ఉపక్రమించిన మరికొందరు రైతుల పరిస్థితి కక్కలేని మింగలేని స్థితి. ప్రకృతి వైపరీత్యాలకు తోడు ఈ ఏడాది దాదాపు ముప్పై శాతం మేర పెరిగిన కలుపు, పురుగు మందుల ధరలు రైతులను ఆర్థిక ఇబ్బందులలోకి నెట్టేస్తున్నాయి. మాండూస్ తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాల ధాటికి ఖరీఫ్ వరిసాగులో నష్టాలను చవిచూసిన రైతాంగానికి రబీ అపరాల సాగులోనూ మార్పేమి ఉండదని పలువురు రైతులు నిరాశావాదాన్ని ప్రదర్శిస్తున్నారు.

సమస్య మీది..పరిష్కారం నాది : ఎమ్మెల్యే వంశీ

ప్రజాశక్తి-గన్నవరం

ప్రతి ఇంటికి వస్తా.. సమస్యలు చెప్పండి వాటి పరిష్కారమే లక్ష్యంగా తాను పనిచేస్తా అంటూ గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ చెబుతూ ప్రజలను ఆలోచింప చేస్తున్నారు. ఉంగుటూరు మండలం ఇందుపల్లి గ్రామంలో ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని మహిళలు, వాలంటీర్లు గ్రామ పెద్దలు ఆయనకు ఎదురొచ్చి స్వాగతం పలికారు. ఈ గ్రామానికి ఎంతో చేశారని, పేద ప్రజలకు అండగా ఉన్నారని ప్రజా ప్రతినిధులు ఆయనకు చెప్పడం గమనార్హం. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ తక్షణమే స్పందించి పరిష్కరించే విధంగా ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు చేరువచేస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఇందుపల్లిలో మాట్లాడుతున్న వంశీ

క్యాన్సర్ రోగికి ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

మచిలీపట్నం డ్రైవర్స్ కాలనీకి చెందిన మిరియాల రవి కుమార్‌కు క్యాన్సర్ వ్యాధి రావడం వల్ల 3 నెలల క్రితం ఇతనికి ఎన్ ఆర్ ఐ హాస్పిటల్ లో ఆపరేషన్ చేసి నాలుకను పూర్తిగా

ఆర్థిక సహాయం చేస్తున్న ప్రతినిధులు

తొలగించారు. ప్రస్తుతం అదే హాస్పిటల్‌లో వైద్యం పొందుతున్నాడు. వృత్తిరీత్యా రెస్టారెంట్‌లో పని చేసేవాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పిల్లలు చదువుకుంటున్నారు. వైద్యానికి, మందులకు డబ్బులులేక, కుటుంబ పోషణకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీరికి సహాయ ఫౌండేషన్ గౌరవ సభ్యులు, ఏ ఫ్రెండ్ ఇన్ నీడ్ గ్రూప్ సభ్యులు, శశాంక్, మిత్ర బృందం రూ.20 వేలు సహాయాన్ని అందజేశారు. సహాయ ఫౌండేషన్ లీగల్ సెల్ చైర్మన్ లంకిశెట్టి బాలాజీ, లంకిశెట్టి వనజ రూ.5000 వైద్య ఖర్చుల కోసం అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ఎం డీ ఉస్మాన్ బాషా, జాయింట్ సెక్రటరీ అలుగురి అజయ్, నందం నాని, మహేష్, సుధీర్(సుధ స్టూడియో) తదితరులు పాల్గొన్నారు.

శ్యామ్ కిషోర్ నాయుడు ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-నాగాయలంక

ఆపదలో ఉన్న వారిని ఆదుకునే ఆపద్బాంధవుడు శ్యామ్ కిషోర్ నాయుడు అని వైసిపి జిల్లా కార్యదర్శి కొండవీటి కృష్ణమూర్తి అన్నారు. శ్రీకాకుళం గ్రామానికి చెందిన తానేటి రమణ పక్షవాతంతో బాధపడుతూ మంచానికే పరిమితమైంది. ఈ విషయాన్ని కొండవీటి కృష్ణమూర్తి ద్వారా తెలుసుకున్న అవనిగడ్డకు చెందిన శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు ఆదివారం తానేటి రమణ పరిస్థితి గమనించి చలించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ.6 వేల నగదు సహాయాన్ని రమణ కుటుంబ సభ్యులకు అందజేశారు. పూర్తిగా మంచానికే పరిమితమై మాట్లాడలేని స్థితిలో ఉన్న రమణను ఆదుకున్న శ్యామ్ కిషోర్ నాయుడుకి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

విష్టాస్ విల్లాస్ ప్రాజెక్ట్ బ్రోచర్ ఆవిష్కరణ

గన్నవరం : గన్నవరం మండలం కేసరపల్లి శివారు మేధ టవర్స్‌కు సమీపంలోని విజయలక్ష్మి ఎస్టేట్స్ ఆధ్వర్యంలో సుమారు 16.5 ఎకరాల్లో ఏర్పాటుచేసిన హిమజా కన్స్ట్రక్షన్స్ ఎలైట్ విష్టాస్ విల్లాస్ ప్రాజెక్ట్ బ్రోచర్ ఆవిష్కరణ ఆదివారం చేశారు. సీఆర్డీఏ, రేరా అనుమతితో విలాసవంతమైన విల్లాలు, లగ్జరీ ఫ్లాట్ నిర్మాణానికి ప్రాజెక్టు యజమానులు భూమిపూజ

జ్యోతిప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే వంశీమోహన్

చేశారు. గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టులతో వినియోగదారుల ఆదరణ పొందుతున్న హిమజా కన్స్ట్రక్షన్స్ ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న మరో నూతన ప్రాజెక్టును విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరువలో నిర్మించామని సంస్థ చైర్మన్ చలసాని నాగసురేష్ , బసవరావులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే వంశీమోహన్ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో కేసరపల్లి రాజధాని ప్రాంతం, విమానాశ్రయ కేంద్రంతో ఎంతో అభివృద్ధి అవుతుందన్నారు. లేఅవుట్ ఆవరణలో " సంక్రాంతి వేడుకలు విశేషంగా ఆకట్టుకున్నాయి . కార్యక్రమంలో ఎంపీపీ అనగాని రవి, జడ్పిటిసి ఎలిజిబెత్ రాణి, సర్పంచ్ లక్ష్మి మౌనిక, కో ఆప్షన్ సభ్యులు గౌసాని, కన్స్ట్రక్షన్ , విజయలక్ష్మి ఎస్టేట్స్ కుటుంబ సభ్యులు, బంధువులు , వ్యాపారవేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

'సాఫ్ట్‌టెన్నిస్' కార్యవర్గం ఏకగ్రీవం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ వార్షిక సర్వసభ్య సమావేశం ఆదివారం హెూటల్ ఐలాపురంలో జరిగింది. సమావేశం అనంతరం 2022-2026 వ్యవధికి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. చైర్మన్‌గా డి.నవీన్ కుమార్, అధ్యక్షుడుగా వల్లే శ్రీనుబాబు, ప్రధాన కార్యదర్శిగా డి.దిలీప్ కుమార్, కోశాధికారిగా బి.నీరజ ఎన్నికయ్యారు. సంయుక్త కార్యదర్సులుగా ఎస్.నవీన్ కుమార్, డి.సుధీర్, ఉపాధ్యక్షులుగా డి.మునయ్య, కె.మాధవి, కార్యవర్గ సభ్యులుగా జి.అప్పన్న, బి.మేరీ జ్యోతిలను ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గం నాలుగు సంవత్సరాల పాటు కొనసాగుతుందని రిటర్నింగ్ అధికారి, అడ్వకేట్ కె.స్టాలిన్ ప్రకటించారు. ఆమెచూర్ సాఫ్ట్ టెన్నిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పరిశీలకునిగా ఫెడరేషన్ సంయుక్త కార్యదర్శి వి.లక్ష్మీకాంత్, ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ పరిశీలకునిగా ఎస్.ఏ.అజీజ్ పాల్గొన్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా అబ్దుల్ కరీమ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా బి.సురేష్, అడ్వైసర్ గా బి.గంగాధరరావు నియమితులయ్యారు.

డాన్‌బాస్కో 40వ వార్షికోత్సవం

విజయవాడ: గురునానక్ నగర్‌లోని డాన్‌బాస్కో స్కూలులో 40వ వార్సికోత్సవ వేడుకలు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఢిల్లీ ఆర్థికపరమైన అంశాలను అధ్యయనం చేసి భారత ప్రభుత్వానికి, పార్లమెంట్ సభ్యులకు సేవలందించిన ప్రొఫెసర్ కె.యస్.చలపతిరావు మాట్లాడుతూ ఒక విద్యార్థి వ్యక్తిత్వం స్కూలులోనే రూపుదిద్దుకుంటుందని, అది వారి జీవితాలని మార్చివేస్తుందని, చదువును ఎవ్వరూ దొంగిలించలేరని పేర్కొన్నారు. మారుతున్న సమాజంలో తల్లిదండ్రులు గురుతరమైన బాధ్యతను స్వీకరించి ఉపాధ్యాయుల పట్ల అంకిత భావాన్ని గౌరవాన్ని పెంపొందించాలని ఆకాంక్షించారు. 40 సంవత్సరాలుగా అవిరళకృషి జరుపుతున్న డాన్‌బాస్కో స్కూలు వారిని నేషనల్ ఇన్నోవేషన్ హబ్‌గా భారతప్రభుత్వ నీతిఆయోగ్ గుర్తించడం, స్టార్టప్ ల్యాబ్ ఉండడం, అనేక జాతీయ, అంతర్జాతీయ అవార్డులు సొంతం చేసుకోవడం సామాన్యమైన విషయం కాదని, దాని వెనుక ఉన్న శ్రమను గుర్తించి విద్యాసంస్థను తల్లిదండ్రులు గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంటినీ హాస్పటల్ ఇంటర్వెన్షన్ కార్డియాలజిస్ట్ డాక్టర్ కృష్ణచంద్, కాటూరి మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాకేష్, ప్రముఖ డయాబెటాలజిస్ట్ డాక్టర్ రామబ్రహ్మం, చెన్నై రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ రామశేషయ్య మాట్లాడారు. 2022లో ఈ స్కూలు విద్యార్థులు పంపిన ప్రాజెక్టులు జాతీయ స్థాయిలో 300లోపు స్థానాన్ని కైవసం చేసుకున్నాయని తెలిపారు. తదనంతరం కరాటే, బాస్కెట్‌బాల్, నేషనల్ ఇన్స్పైర్ అవార్డులు పొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో బి.వి.ఎన్.ప్రసాద్ పాల్గొన్నారు.

22న పాలకవర్గం ఎన్నికలు

విజయవాడ : విజయవాడ సత్యనారాయణపురంలోని శారదాంబ మహిళా కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు పాలకవర్గ ఎన్నికలు ఈ నెల 22న నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల షెడ్యూల్ వివరాలను తెలిపారు. అర్హులైన జాబితాను గత నెల 30న ప్రకటించి అభ్యంతరాలు స్వీకరించినట్లు తెలిపారు. తుది జాబితాను ఈ నెల 6న ప్రకటించినట్లు పేర్కొన్నారు. ఓటర్ల తుది జాబితాను 9న సోమవారం ఎన్నికల అధికారికి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 13న అభ్యర్థుల నుంచి నామినేషన్ల స్వీకరణ, 14న పరిశీలన, 15న ఉపసంహరణకు అనుమతించనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల అధికారిగా సహకార సంఘాల అసిస్టెంట్ రిజిస్ట్రారు వైవి కోటేశ్వరరావు వ్యవహరిస్తారని తెలిపారు.

పల్లె వాతావరణం తలపించేలా సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: సిటీకేబుల్ వ్యవస్థాపకులు పొట్లూరి రామకృష్ణ జయంతి ఉత్సవాల్లో భాగంగా సిటీ కేబుల్, లియో, శ్రీ చక్ర, జీ తెలుగు, జీ సినిమా సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. పల్లె వాతావరణాన్ని తలపించేలా ఈ సంబరాలు జరిగాయి. పటమట జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్‌లో జరిగిన ముగ్గుల పోటీలు, గంగిరెద్దుల విన్యాసాలు, భోగి మంటలతో సంక్రాంతి పండుగ ముందుగానే వచ్చిందా అన్నట్లుగా జరిగాయి. ఈ సందర్భంగా సిటీకేబుల్ ఎండి పొట్లూరి సాయిబాబు మాట్లాడుతూ గెలుపు ఓటములతో సంబంధం లేకుండా మహిళలు ఉత్సహంగా ఈ పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. సంక్రాంతి సంప్రదాయాలను ప్రోత్సహించేందుకు ప్రతి ఏటా ఈ తరహా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు జనవరి 28న పొట్లూరి రామకృష్ణ జయంతి కార్యక్రమాల్లో అందజేస్తామన్నారు. పొట్లూరి రామకృష్ణ కుమార్తె మానస మాట్లాడుతూ మహిళలు వేసిన ప్రతి ముగ్గు చాలా

బాగుందని, విజేతలను ఎంపిక చేయడం న్యాయనిర్ణేతలకు కూడా కష్టంగా మారిందని తెలిపారు. సాయి ప్రాపర్టీస్ అండ్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ అధినేత సిహెచ్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ సిటీకేబుల్ వారితో కలిసి రెండో సంవత్సరం ఈ ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామని చెప్పారు. తమ సంస్థ తరపున ముగ్గురు విజేతలకు, పది మందికి

ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నామని అన్నారు. మచిలీపట్టణంకు చెందిన భవాని మొదటి బహుమతి, నందిగామకు చెందిన జి.దీపికా ద్వితీయ బహుమతి, గుంటూరుకు చెందిన మణి మంజరి తతీయ బహుమతి గెలుపొందారు. ఈ కార్యక్రమంలో నక్షత్ర ఎక్సక్లూసివ్ నైట్ వేర్, రెడీమేడ్ డ్రెస్సెస్ అధినేత బాజీ పాల్గొన్నారు.

ముగిసిన నాస్తిక మహాసభలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

నగరంలోని బెంజిసర్కిల్ వద్ద గల నాస్తిక కేంద్రంలో గత రెండు రోజుల నుండి జరుగుతున్న నాస్తిక మహాసభలు ఆదివారం ఘనంగా ముగిశాయని నాస్తిక కేంద్రం చైర్మన్ డాక్టర్ జి.సమరం తెలిపారు. నాస్తికులు, మానవతా వాదులు, అభ్యుదయ వాదులు సామాజిక సంక్షేమం కోసం, మానవ కళ్యాణం కోసం చేసే కృషిని బలపరచవలసిందిగా మహాసభల్లో కోరినట్లు తెలిపారు. పిల్లల్లో చిన్నప్పటి నుండి విశ్లేషణాత్మక దృష్టిని, సత్యశోధనని, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే విధంగా విద్యావిధానం ఉండాలని, దానికి తగిన విధంగా పాఠ్యాంశాలను రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. మూఢనమ్మకాలు, చాందస సాంప్రదాయాలు సమాజప్రగతికి అవరోధం కనుక వాటిని నిర్మూలించడానికి ప్రభుత్వం, ప్రజలు కృషి చేయాలని కోరినట్లు తెలిపారు. మానవ హక్కులకు అవరోధంగా నిలిచే ఆచారాలను, సంప్రదాయాలను ఖండించాలని కోరినట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యకలాపాలు మత ప్రమేయం లేకుండా ఉండాలని, మతాన్ని ప్రభుత్వ పాలనని విడదీయాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి ప్రభుత్వం తగిన సదుపాయాలను కలిగించాలని కోరినట్లు తెలిపారు. మతకలహాలు, కులపరమైన దౌర్జన్యాలు జరగని వాతావరణం నెలకొనడానికి రాజకీయ పార్టీలు తమ విధానాలను రూపొందించాలన్నారు. ఏవిధంగానూ కులతత్వాన్ని, మతతత్వాన్ని, రెచ్చగొట్టకూడదని, మానవులంతా ఒకే కుటుంబమనే భావం పెంపొందించేవిధంగా తమ విధానం రూపొందించాలని డిమాండ్ చేశారు. కులాలు, మతాల ప్రమేయం లేకుండా సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించాలని , అందరికీ సమానమైన సౌకర్యాలు లభించేలా రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారను. మానవులందరికీ సమానమైన స్వేచ్ఛ, గౌరవం కలిగేలా ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. సమాజంలో నైతికత, మానవత, అభ్యుదయం, శాంతి నెలకొనేలా అందరూ కృషి చేయాలని మహాసభల డిక్లరేషన్‌లో డిమాండ్ చేసినట్లు తెలిపారు. మహాసభలకు వచ్చిన ప్రతినిధులందరూ కూడా డిక్లరేషన్‌ని ఏకగ్రీవంగా ఆమోదించారన్నారు. రజతా గోరా కాన్ఫరెన్స్ డిక్లరేషన్‌ను చదవగా, ఓలాస్‌గోరా, సుదీప్తి, హాసిల్ గోరా వివిధ దేశాల నుండి వచ్చిన సందేశాలను చదివి వినిపించారు. వికాస్ గోరా వందన సమర్పణతో మహాసభలు ముగిశాయని తెలిపారు.

సిద్ధార్థ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: మొగల్‌రాజపురంలోని వి.పి. సిద్దార్ద పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులచే ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమానికి కమీషన్ ఆఫ్ ఇన్‌కంట్యాక్స్ అనిల్ కుమార్ ముఖ్య అతిధగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకుని ఉన్నత స్థాయికి వెళ్లాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ మేడా సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు. ఫొటో-8-శ్రీ మల్లేశ్వరస్వామి వారి ఆలయ పున: నిర్మాణ పనుల పరిశీలిస్తున్న ఆలయ ఇఒ భ్రమరాంబ తదితరులు

ఆలయ పునర్నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రిపై శ్రీ మల్లేశ్వర స్వామి వారి ఆలయ పునర్నిర్మాణ పనులలో భాగంగా వైదిక కమిటీ సభ్యులు సూచించిన ముహూర్తం ప్రకారం ఆదివారం మల్లేశ్వర స్వామి వారి ఆలయ ద్వార బంధం కార్యక్రమం జరిగింది. సంబంధిత పనులను దేవాదాయ శాఖ అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ దర్భముళ్ల భ్రమరాంబ, వైదిక కమిటీ సభ్యులు ఆర్. శ్రీనివాస శాస్త్రి, కార్యనిర్వాహక ఇంజినీరు కె.వి.ఎస్ కోటేశ్వరరావు, సహాయ కార్యనిర్వాహనాధికారి వార్లు ఎన్. రమేష్, బి. వెంకటరెడ్డి, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలి

ముగిసిన కోవే-సిడ్బీ స్వావలంభన్ మేళా

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: పురుషులతో పాటు సమానంగా మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, వ్యాపార రంగాలలో రాణించి మంచి పారిశ్రామికవేత్తలుగా తయారుకావాలని సిడ్బీ మేనేజర్ శ్రీరామచంద్రమూర్తి అన్నారు. బెంజిసర్కిల్ వద్ద గల వేదిక కళ్యాణమండపంలో గత మూడు రోజులుగా జరుగుతున్న సిడ్బీ- కోవే స్వావలంభన్ మేళా

ముగింపు కార్యక్రమం ఆదివారం సాయంత్రం జరిగింది. మేళాలో స్టాల్స్‌ను ఏర్పాటుచేసిన మహిళలకు సర్టిఫికెట్లను అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళా ఉత్పత్తులకు మార్కెటింగ్ చేసుకునేందుకు సిడ్బీ పూర్తి సహకారం అందిస్తుందన్నారు. కోవే (కాన్ఫడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌పెన్యూర్స్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో మొదటిసారిగదా ఏర్పాటుచేసిన స్వావలంభన్ మేళాకు మహిళల నుండి మంచి స్పందన లభించిందని తెలిపారు. కోవే రాష్ట్ర అధ్యక్షులు రాధిక మాట్లాడుతూ కోవే-సిడ్బీ సహకారంతో మొదటిసారిగా ఏర్పాటుచేసిన మేళాకు మంచి స్పందన లభించిందని రానున్న కాలంలో మరింత పెద్ద స్థాయిలో ఇటువంటి ప్రదర్శన ఏర్పాటుచేస్తామన్నారు. ముఖ్యంగా మహిళలు వారి ఆర్థిక అవసరాలను తీర్చుకునే విధంగా చిన్న వ్యాపార సంస్థల ద్వారా వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశం కల్పించమే కోవే ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ ప్రదర్శనలో 50 స్టాల్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈకార్యక్రమంలో కోవే నేషనల్ జాయింట్ సెక్రటరీ అపర్ణ, ఎపి ఛాప్టర్ సెక్రటరీ విజయలక్ష్మి, మోహిని, శ్రావణి, సత్యవతి పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.